


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 7 ఆగస్టు 2025 పేజీలు 13


## జిహెచ్ఎంసిలో
# ఆచార్య జయశంకర్ జయంతి

### స్వరాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ కమిషనర్ ఆర్‌వి కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర సాధనకు అంకితం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతి నీ పురస్కరించుకుని జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆచార్య జయశంకర్ సేవలను గుర్తు చేసుకున్నారు.

మిగతా 2లో

# కునుకు కరువైంది..!

- పెరిగిన దోమల బెడద
- కాలనీల్లో ఫాగింగ్ చేయని అధికారులు
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తత కరువు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల బెడద ఎక్కువవుతోంది. పలుచోట్ల వరద నీరు, చెత్తా చెదారం చేరడంతో దోమలకు నిలయంగా మారి కాలనీపై దాడి చేస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజలకు కునుకు లేకుండా పోతోంది. ముఖ్యంగా హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల కాలం కాబట్టి దోమల నివా రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. **నివారణ చర్యలు శూన్యం..** దోమల నివారణకు జీహెచ్ఎంసీలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినా, పట్టింపు లేకపోవడంతో నివారణ చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏటా దోమల నివారణకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయిస్తున్నా, క్షేత్రస్థాయిలో అమలుచేయడంలో సిబ్బంది విఫలమవుతు న్నారు. ముఖ్యంగా దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు లేకపోవడం తో జీహెచ్ఎంసీ పరిధిలోని శివారు ప్రాంతాల ప్రజలు దోమ కాటుకు గురై రోగాల బారిన పడుతున్నారు.

**నో ఫాగింగ్...** హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలోని ఆయా కాలనీల్లో జీహెచ్ ఎంసీ అధికారులు ఫాగింగ్‌పై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. గతంలో వారంలో ఒకటి, రెండు సార్లైనా ఫాగింగ్ చేసేది, ఇప్పుడు అదికూడా లేదని అంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్ ఎంసీ అధికారులు పట్టించుకుని దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, నిత్యం సాయంత్రం వేళల్లో ఫాగింగ్ చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## ముంపు సమస్యకు
# శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయన్స్ కాలనీలో ముంపు సమస్య పరిష్కారానికి నూతనంగా చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డోయన్స్ కాలనీ ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన వర్షకాలంలో చెరువు నిండి లోతట్టు కాలనీలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన

మిగతా 2లో

# ప్రజల మనిషి జయశంకర్ సార్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం ఎల్.బి.నగర్ ప్రధాన రహదారిపై ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచే ఉంటారన్నారు.తెలంగాణ ఉద్యమం కోసం,ఉద్యమ భావజాల ప్రసరణ కోసం తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి,శ్రీనివాస చారి,సల్వాచారి,ప్రతిక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జయశంకర్ సార్ జయంతి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ కలలు కన్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, బంగారు తెలంగాణ కోసం జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ సార్ విగ్రహానికి నాగేందర్ యాదవ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన జయశంకర్ సార్ మహానీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ సైద్ధాంతికంగా తెలంగాణ ఉద్యోగాలు, నీళ్ళు, నిధులు, వనరులు తదితర విషయాలను వివరించిన తీరు అప్పటి ఆంధ్రా పాలకుల గుండెల్లో గుబులు పుట్టించాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోవింద చారి, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, గోపినగర్ బస్తీ



అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్ గుప్త, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శేఖర్, రమణ, శ్రీనివాస్, సుభాష్ రాథోడ్, కుటుంబరావు, నర్సింహా, సత్యనారాయణ, మహేష్ చారీ, అశోక్, మహేందర్ సింగ్, నవీన్, నరేందర్, సుధాకర్ చారీ, వెంకట్ రాములు, సుగుణ రావు, మోహన్ రావు, కుమార్ మహిళలు కళ్యాణి, లక్ష్మి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసిలో ఆచార్య జయశంకర్ జయంతి



**మొదటి పేజి తరువాయి :**ఆచార్య జయశంకర్ ప్రొఫెసర్ గా విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూనే తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధ న కోసం పూర్తిగా అంకితం చేశారనీ జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు. వారి సేవలు చిరస్మరణీయమని చెప్పారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు అసలైన నివాళి అని కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ లు , రఘు ప్రసాద్, గీతా రాధిక, వేణు గోపాల్, సీఈ రత్నాకర్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి మహమ్మద్ ముర్తుజా, పిఆర్ఓ యం దశరథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు కొమిరిశెట్టి సాయిబాబా ఘన నివాళులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సిద్ధాంతకర్త , ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ చిత్ర పటానికి శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుడుతూ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన తొలి ఉద్యమకారుడని, తన తుది శ్వాస వరకు అహర్నిశలు తెలంగాణ కోసం తపించిన మహానుభావుడు జయశంకర్ అని, ఆయన జీవితం ఎంతో ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు , రాగం జంగయ్య యాదవ్ , దారుగుపల్లి నరేష్, అంజమ్మ , జగదీష్ , ఆకుల యాదగిరి, శామ్లెట్



శ్రీనివాస్ మధు, అజీమ్ , ఖాదర్ ఖాన్ , వెంకట్ రెడ్డి , సురేష్ , తాహెర్ , బురాన్ , బాలామని తదితరులు పాల్గొన్నారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం



**మొదటి పేజి తరువాయి :** పరిష్కరించి, వరద నీటి కాలువ నిర్మాణం పనులను త్వరలోనే చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష , డీఈ ఆనంద్, నాయకులు మారబోయిన రాజు యాదవ్ , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, డోయన్స్ కాలనీ వాసులు లింగారెడ్డి, నర్సింహా రెడ్డి, ప్రకాష్, రామకృష్ణ, అనంత రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఆహారం మాత్రమేకాదు మంచి ఔషధం

## –డి.ఎం.అండ్ హెచ్. ఓ. డా. వేంకటేశ్వర్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పుట్టిన బిడ్డకు తల్లి పాలు కేవలం ఆహారమేకాదు,తల్లి పాలు మంచి ఔషధంలాంటిదని,అందుకే తల్లి పాలకు ప్రపంచంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వేంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వేంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మనిషి తప్ప ఏ క్షీర జంతువులు తమ పిల్లలకు ఇతర జంతువుల పాలు పట్టదుఅని,తల్లి పాలకు ఎంతో ప్రత్యేకతను చాటుకుందన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత రెండు రోజులపాటు ముర్రు పాలు బిడ్డకు ఇవ్వడంవల్ల,బిడ్డ ఆరోగ్యానికి జీవితాంతం రక్షణ కవచంలా పనిచేస్తుందని,ఇద బిడ్డకు మొదటి టీకాతో సమానమని,తల్లి పాలను మించిన ఆహారం మరోకటి ఉండదన్నారు. పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఆహారం మాత్రమేకాదు,మంచి ఔషధంఅని,వివిధ రకాల వ్యాధులనుంచి బిడ్డను కాపాడుతుందన్నారు. రోబో శక్తి పెరగడమే కాకుండా బిడ్డ ఏదగడానికి దోహదం చేస్తుందని,అందుకే కనీసం ఆరు నెలలపాటు తప్పకుండా బిడ్డకు తల్లి పాలు పట్టించాలని ఆయన తెలిపారు. సహజ సిద్ధమైన తల్లి పాలలోయాంటిబాడీలు విటమిన్లు నాణ్యమైన ప్రొటిన్లు ఒమెగా త్రీ వంటి బిడ్డ మానసిక వికాసానికి ఎంతో తోడ్పాడతాయని,గర్భిణీగా ఉన్నప్పుడే తల్లిపాలు పట్టే విధానం గురించి ఎ.ఎన్.ఎం.లు,ఆశా వర్కర్లు,ఆయాలు ప్రత్యేకంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఇవ్వడంవల్ల బిడ్డకే కాదు తల్లికికూడా ఎంతో మేలు చేస్తుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ప్రొగ్రామ్ ఆఫీసర్లు డా. రాధిక, డా. పూనం,మాస్ మీడియా అధికారి కె. శ్రీనివాసులు,డి.పి.హెచ్.ఎన్.ఓ. మన్మధమ్మ,వైద్యాధికారులు ,సూపర్‌వైజర్లు, ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ పోరాటం స్ఫూర్తిదాయకం : మహమ్మద్ ఉస్మాన్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆ ర్ఎస్ సీనియర్ నేత మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయ శంకర్ 91వ జయంతి సందర్భంగా మౌలాలి చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి ఉస్మాన్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమంలో కేసీఆర్ తో పాటుగా తామందరం చురుకుగా పాల్గొన్నామని ఆనాటి రోజులను గుర్తుకు చేసుకున్నారు. యువతలో ఉద్యమ స్ఫూర్తి నింపి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఎంతో కృషి చేశారన్నారు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయని ఉస్మాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మౌలా లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఆదినా రాయణ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, మారుతీ ప్రసాద్, అరవింద్ గౌడ్, దస్తగిరి, ఎంఏ రషీద్, జియా, సంజీవ, శ్రీధర్, జాహిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ ఛలో ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న నగర కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ ఢిల్లీలోని జంతర్-మంతర్‌వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమంలో పాల్గొనే ందుకు నగరంనుంచి, నగరానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు రాంశెట్టి నరేందర్, పాటి రాంబాబు గౌడ్, ఎస్.కె. ఆశోక్,బాసరి రాజు, నాగేష్, వెంకటేష్‌లు బయలుదేరి,ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.సి.లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే, 42 శాతం రిజర్వేషన్లు కల్పించవల్సిన అవసరం ఎంతో ఉందని,కేంద్ర ప్రభుత్వం కావాలనే బి.సి.లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించకుండా అడ్డుకుంటున్నందునే, తెలంగాణ రాష్ట్రంనుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఛలో ఢిల్లీకి బి.సి.లు భారీ ఏత్తున తరలివచ్చి,తమ గళాన్ని వినిపించారని వారు చెప్పారు.



# కాసుల కక్కుర్తితో వెటర్నరీ డాక్టర్ల గలీజ్ దందా ...



- వెటర్నరీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డాక్టర్ల దోపిడి
- దయాగ్నస్టిక్ సెంటర్లతో కుమ్మక్కు
- జీతం కాకుండానే నెలకు లక్షలు సంపాదిస్తున్న డాక్టర్లు
- స్వయంగా మెడికల్ షాపులు, డయాగ్నస్టిక్ సెంటర్ల లో భాగస్వామ్యం ?
- మిత్రులు, బంధువుల పేరిట బహిరంగ వ్యాపారం ?
- నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్న ఇన్చార్జి సూపరింటెండెంట్
- బెంబేలెత్తిపోతున్న పెట్ లవర్స్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మూగజీవాలకు ప్రేమతో వైద్యం చేయాల్సిన డాక్టర్లు , కాసులకు కక్కుర్తి పడి వాటి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఘటనలు నారాయణగూడ లోని సూపర్ స్పెషాలిటీ వెటర్నరీ హాస్పటల్లో జరుగుతున్నాయి. ఇందులో పనిచేసే డాక్టర్లు పెట్ లవర్స్ రక్తాన్ని పీల్చుకు తాగుతున్న వైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పోటీలు పడి మరి డాక్టర్లు డయాగ్నొస్టిక్, మెడికల్ షాపులతో కుమ్మక్కవుతున్నారు. ఒక్కో డాక్టరు ఒక్కో మెడికల్ షాపు, ఒక్కో డయాగ్నొస్టిక్ సెంటర్ తో కుమ్మక్క అవుతున్నట్లుగా బాధితులు తెలిపారు. పెంపుడు జంతువుకి చిన్న జబ్బుతో పోయిన వ్యక్తులు వేలల్లో వారు రాస్తున్న బిల్లులు చూసి బెంబేలెత్తిపోతున్నారు. వారు రాసే టెస్టులు చూసి సామాన్యుల కు దిమ్మదిరిగి మైండ్ బ్లాంక్ అవుతున్నట్లు వినికిడి. దీనంతటికీ కారణం అందులో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ డాక్టర్ కులకర్ణిగా పెట్ లవర్స్ బాధితులు చెబుతున్నారు. హాస్పటల్ కి ప్రతిరోజు 250 నుంచి 300 వరకు తమ పెంపుడు జంతువులతో యజమానులు వస్తుంటారు. ఇందులో దాదాపు సగం జంతువులకు బ్లడ్ టెస్ట్ ల పేరిట డయాగ్నోస్టిక్ సెంటర్ కు పంపుతుంటారు. డాక్టర్లు డైరెక్ట్ గా ఆయా డయాగ్నొస్టిక్ సెంటర్ విసిటింగ్ కార్డులను మెడికల్ ప్రిస్క్రిప్షన్ కు అటాచ్ చేసి మరి, అదే సెంటర్ కు పోవాలని చెబుతారు. అక్కడికి కాకుండా వేరే సెంటర్ కు పోతే ఆ పెట్ యజమానిని రిపోర్టు సరిగా లేవంటూ భయపడతారు. ఇదంతా డాక్టర్లు మొత్తం కుమ్మక్కై ఈ దందాను నడిపిస్తున్నట్టుగా పలువురు తెలిపారు. ఆసుపత్రిలోని ఎక్స్రే, బ్లడ్ ల్యాబ్ లను రిపేర్ చేయించకుండా, బయటి డయాగ్నొస్టిక్ సెంటర్లకు అనుకూలంగా పనిచేస్తున్నారు. గడిచిన మంగళవారం రవి అనే బాధితుడు తన జర్మన్ షెఫర్డ్ డాగ్ తో హాస్పిటల్ కి వెళ్ళాడు. క్యాబిన్ వన్ లో ఉన్న డాక్టర్ అరవిందు కుమార్ డాగ్ ను చూసి రెండు టెస్టులు రాశాడు. ఆ స్లిప్పును తీసుకొని ఆస్పత్రి సమీపంలో ఉన్న సాయి దయాగ్నొసక్ సెంటర్ కు వెళ్లాడు. అందులో ఒక టెస్ట్ రూ.500 ,మరో టెస్ట్ రూ.4,500 గా తెలిపారు. రూ.4500 టెస్టును పక్కనే ఉన్న మరో దయాగ్నొ పెట్ సెంటర్ న సంప్రదించగా వారు రూ.1800 కు చేస్తామన్నారు. టెస్ట్ ల అనంతరం ఆ రిపోర్ట్ తీసుకొని డాక్టర్ వద్దకు వెళ్ళగానే, బిల్లు పైన ఉన్న పేరును చూసి డాక్టర్ అరవింద్ కుమార్ తను చెప్పిన సెంటర్ వెళ్లకుండా, మరో సెంటర్ కు వెళ్లినందుకు పెట్ యజమానిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీంతో పెట్ యజమాని డాక్టర్ ను ఎదురు ప్రశ్నించగా .. తాము చెప్పిన వద్దకే పోవాలని వారు దబాయించడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. దీంతో ఆ బాధితుడు ఆ ప్రాంతంలోని లక్ష్మణ్, సాయి, దయాగ్నో పెట్ సెంటర్లను తనిఖీ చేయగా వారి బండారం బయటపడింది. డాక్టర్ కులకర్ణి ఒక్క మంగళవారం నాడే 110 కేసులు చూసినట్లుగా బాధితుడు తెలిపారు. ఇందులో 80% బ్లడ్ టెస్ట్ కు పెట్స్ ను పురమాయించినట్లు ఆయన తెలిపారు. వీరి వ్యవహారాలకు సంబంధించిన ఆధారాలు అన్ని తన వద్ద ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ దందాపై విచారణ జరపాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. సామాన్యుల జేబు ఖాళీ చేస్తున్న ఈ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ అధికారులు వెటర్నరీ ఆసుపత్రులను పట్టించుకోకపోవడంతో అక్కడ పనిచేస్తున్న డాక్టర్లకు, ప్రైవేట్ మెడికల్ షాపులకు మధ్య అవగాహనలు కుదుర్చుకొని సామాన్యులను దోచుకుంటున్నట్లుగా అర్థమవుతుందని ఆయన చెప్పారు. వారి జీతం కాకుండానే ఒక్కో డాక్టరు లక్ష రూపాయల వరకు ఈ అక్రమ సంపాదన ద్వారా దండుకుంటున్నారని ఆయన ఆరోపణ చేశారు. దీనిపై ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించగా, అటువంటి దందా ఆసుపత్రిలో జరగటం లేదని తెలిపారు.అంతా సవ్యంగా నడుస్తున్నట్లుగా, డాక్టర్లంతా ప్రజల క్షేమం కొరకే పని చేస్తున్నట్లుగా వివరించారు. ప్రైవేట్ మెడికల్ షాపులు, దయాగ్నొస్టిక్ సెంటర్ల దందాను తాను వచ్చాక అడ్డుకుంటున్నానని అన్నారు. ఆసుపత్రిలో ఎక్స్రే, ల్యాబ్స్ ప్రిపేర్ చేయాలని వెటర్నరీ డైరెక్టర్ కు ఇండెంట్ పెట్టానని అన్నారు. సీనియర్ డాక్టర్ కులకర్ణి వ్యవహారంపై సూపర్డెంట్ ని అడగగా.. బుధవారం మధ్యాహ్నం నుంచి డ్యూటీలో లేదని, తను షుగర్ లెవెల్స్ పెరగడంతో 20 రోజులు, ఈరోజు నుంచి లీవ్ లో ఉంటాడని తెలిపారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ డాక్టర్ కులకర్ణిని ఫోన్ లో వివరణ కోసం సంప్రదించేందుకు ప్రయత్నించగా, కాల్ లిఫ్ట్ చేయలేదు. అనంతరం ఎన్నిసార్లు కాల్ చేసినా కట్ చేస్తూ పోయాడు.

రవి బాధితుడు : మంగళవారం తన జర్మన్ షెఫర్డ్ డాగ్ కు ముక్కు వెంట రక్తం వస్తుండడంతో ఆసుపత్రికి తీసుకెళ్లా.తన పెట్ ను చూసిన డాక్టర్ అరవింద్ , టెస్టుల విషయంలో తనను దబాయించాడని అన్నారు. వీరి దబాయింపులను తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలో ఉన్న దయాగ్నస్టిక్ సెంటర్ లను పరిశీలించా. ఒక్కో డాక్టరు తమ వాటా లకు అనుగుణంగా పోటీలు పడి రక్త పరీక్షలకు రాస్తున్నట్లు తేలింది. వీరి సంపాదనను ఆరా తీయగా, లక్షలు దండుకుంటున్నట్లుగా అర్థమైంది. ఈ సెంటర్ల నుంచి వీరి పూర్తి దందాకు చెందిన ఆధారాలు సేకరించాను. వీటన్నిటిని బయట పెడతాను. వీరిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. డాక్టర్ కులకర్ణిని తన దోపిడీపై నిలదీయగా, ఇంటికి రా మాట్లాడుకుందాం అన్నాడు.

# స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లో పాఠశాలలు, కళాశాలలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. బుధవారం డివిజన్లోని పలు ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన ప్రాదిపదికన జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనాలు చాలా వేగంగా వెళ్లడం వలన బస్తీలలో ఉన్న మరియు అపార్ట్మెంట్ వాసులు ఆక్సిడెంట్లు ఎక్కువగా అవుతున్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా జోనల్ కమిషనర్ రవికిరణ్ తో మాట్లాడి దాదాపు రెండు లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఆ నిధులతో డివిజన్లోని పలు ప్రాంతాల్లో నూతన స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు.

# 4 రోజుల పాటు మైనింగ్ ఎక్స్‌పో

## - కోల్ కత్తాలో జరగనున్న కార్యక్రమం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ : అంతర్జాతీయ మైనింగ్, లోహాలు, ఖనిజాల ప్రదర్శనను అక్టోబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఎంజిఎంఐ, టాఫ్కాన్ సంస్థలు తెలిపాయి. నాలుగు రోజుల పాటు కోల్కతాలో జరగనున్న ఈ కార్యక్రమంలో కీలక ఖనిజ వెలికితీత వ్యూహాలను, ముఖ్యంగా అర్జెంటీనాలో కొనుగోలు చేసిన ఐదు లిథియం బ్లాకులను చర్చించనున్నట్లు వెల్లడించాయి. మైనింగ్, తయారీ రంగాలలో భారతదేశాన్ని ప్రపంచ కేంద్రంగా నిలపడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి లక్ష్యంగా పెట్టుకుందని తెలిపాయి. దీనికి కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి హాజరు కానున్నారని వెల్లడించాయి. 25 దేశాల నుండి 600 మందికి పైగా ఎగ్జిబిటర్లు, 100 మంది స్పీకర్లు పాల్గొంటారని తెలిపాయి.

# విద్యార్థులకు ఉన్నత చదువును అందించాలి

మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 6)ః విద్యార్థులకు ఉన్నత చదువును అందించాలని సుశీంద్రరావు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశఖూలలో నూతనంగా ఏర్పాటుచేసిన లైబ్రరి, సైన్స్‌ల్యాబ్, మరియు కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిధిగా జిల్లా వైద్యాధికారి సుశీంద్రరావు పాల్గొని ప్రారంభించారు.

# బహుభాషా దేశంలో అనువాదం అవశ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బహు భాషలు మాట్లాడే మనదేశంలో అనువాదం ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఒకరి సంస్కృతి, సంప్రదాయాలను మరొకరు తెలుసుకోవడానికి ఇది అత్యావశ్యకమని ప్రముఖ రచయిత, అనువాదకుడు జెర్రీ పింటో అన్నారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల సృజనాత్మక రచన కార్యశాలలో ప్రధాన వక్తగా ఆయన పాల్గొన్నారు. కార్యశాల ముగింపు సదస్సులో, అనువాదం యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై బుధవారం జెర్రీ పింటో ప్రసంగించారు. ఒక భాష నుంచి మరొక భాషకు పదాలను అనువదించే సాంప్రదాయ ఆలోచన కంటే అనువాదం చాలా ప్రాథమికమైనదని ఆయన నొక్కి చెప్పారు.ప్రసంగం అనేది అనువాద చర్యగా పింటో అభివర్ణించారు. ఒక వ్యక్తి మాట్లాడే టప్పుడు, గాలి స్వర తంతువుల ద్వారా వెళుతుందన్నారు. ఒక పదార్థ మాధ్య మం ద్వారా మరొక వ్యక్తి కర్ణభేరి లోకి ప్రయాణించే కంపనాలను సృష్టిస్తుందని చెప్పారు. మెదడులోని ఎలక్ట్రోకెమికల్ సిగ్నళ్ళుగా మారి, అక్కడ అవి అర్థంలోకి రూపాంతరం చెందు తాయ న్నారు. మాట్లాడటం, వినడం యొక్క ప్రతి చర్యలో, మనం యాంత్రిక శక్తి నుంచి ఎలక్ట్రోకెమికల్ శక్తికి, తిరిగి ప్రసంగానికి అను వదిస్తు న్నామని ఆయన పేర్కొన్నారు.నిర్దిష్ట అజెండాలతో తరచుగా ఉపయోగించే భాష కవిత్వం,

**గీతం కార్యశాలలో స్పష్టీకరించిన ప్రముఖ రచయిత, అనువాదకుడు జెర్రీ పింటో**



సాహిత్యంలో పవిత్ర మూలాలను కలిగి ఉందని,లిపిలు భాషా పరిణామంలో మైలురాళ్ళు గా ఎలా ఉన్నాయో జెర్రీ వివరించారు. పండితుడు జీ.ఎన్. దేవిని ఉటంకిస్తూ, భారతదేశంలో 1,037 భాషలున్నా యన్నారు. ఈ భాషా సంపదలను సంరక్షించడం, అర్థం చేసుకోవడంలో అనువాదం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అనువాదం లేకుండా ప్రజలు విభిన్న సాహిత్యాలను పొందలేరన్నారు. కొన్నిసార్లు అనువాదాలు కూడా అసలు సారాంశాన్ని ప్రతిబింబించలేవని,అటువంట ప్పుడు వీలైతే మూల గ్రంథాలను చూడడం ఉత్తమ మార్గంగా ఆయన అభివర్ణించారు.కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో అనువాద పాత్రపై అడిగిన ప్రశ్నకు బదు లిస్తూ, సాధారణ సాంకేతిక అనువాదాలు త్వరలో ఆటోమేటెడ్ కావచ్చేమో గానీ, సాహిత్య అనువాద కళ భర్తీ చేయలేనిదిగా ఉంటుందని పింటో అంచనా వేశారు. బైబిల్ మాదిరి అనువాదం ఎప్పుడూ పూర్తి కాదని, కానీ విధానం, అవగాహనలో సమూల మార్పులతో ఇది నిరంతరం అభివృద్ధి చెందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ భాషలను అన్వేషించడానికి తమకు తాము కట్టుబడి ఉండాలని సదస్యులకు సూచించారు. రాబోయే 12 నెలల్లో, 12 వేర్వేరు భారతీయ భాషలలో ప్రతిదానిలో కనీసం ఒక పుస్తకాన్ని కొనుగోలు చేసి వాటిని చదవమని విద్యార్థులను జెర్రీ పింటో ప్రోత్సహించారు.ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ సయంతన్ మండల్, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ , పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని, సుసంపన్నమైన సాహిత్య అనుభవాన్ని పొందారు.

IN THE COURT OF HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. NO.2866 OF 2025
Between
Smt Dasari Lakshmi Krishna and others ... Plaintiffs
AND
The Tahsildar, Khairatabad Mandal, Hyderabad and All concerned ... Defendents
NOTICE
The plaintiffs filed suit for declaration of legal heirs in respect of deceased Dasari Krishnaiah, who died on 02-10-2024 and the Hon'ble Court above ordered ALL CONCERNED (D2) paper publication. If anybody has got any objection or claim may appear before the above Court on 14-8-2025 at 10:30hrs with counter, if any Without fail, else the matter will be decided Ex-parte.
// BY ORDER OF THE COURT //
M/s V Raghava Reddy
P. Nagararaju
Advocates
Counsels for Plaintiffs
(M) 9347071007

NOTICE
IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S. No. 874 of 2025
Between:
1) Gurram Srikanth Reddy S/o. Late Gurram Srinivas Reddy Aged about 49 years, Occ: Business, 2) Gurram Raghupathi Reddy S/o. Late Gurram Srinivas Reddy Aged about 54 years, Occ: Business, No.1 & 2 are R/o. H.No.17-1-382/B/74, Bhanu Nagar Saidabad, Hyderabad, T.G. 3) Malgari Sujatha Reddy D/o. Late Gurram Srinivas Reddy W/o. M.Laxmi Kanth Reddy Aged about 52 years, Occ: Household, R/o. FT 208, The Nest Apartments, Block-B1, Sri Laxmi Nagar Colony, Manikonda K.V Ranga Reddy District, T.G. ...Plaintiffs
AND
1) Tahsildar, Saidabad Mandal, Hyderabad District, T.G. 2) Sub-Registrar Registration Office Chikkadpally, Hyderabad, T.G.
3) All Concerned ...Defendants
To All Concerned ...Defendant No.3
Please take notice that the above named Plaintiffs has filed the above suit for declaration of the legal heirs of the deceased Gurram Manikkamma alias Manikkamma W/o. Late Gurram Sai Reddy and Gurram Srinivas Reddy S/o. Late Gurram Sai Reddy and Gurram Hemalatha W/o. Late Gurram Srinivas Reddy the above suit is posted on 23.09.2025 at 10:30 AM in the above mentioned court, you have to appear in person or through an advocate on that day, otherwise you will be set exparte.
SCHEDULE OF PROPERTY
All that the House Bearing No.1-1-283/2, consisting of Ground and First Floors, admeasuring 100.00 Square Yards or equivalent to 83.61 Square Meters, Situated at Chikkadpally, Hyderabad and bounded by: North:
Neighbour's House, South: Road 40'.0" connecting to Main CC Road, East: Lane 12'.0" Wide, West : Sangam
// By the order of the court //
TALI MIRZA Advocate
# 22-8-362, Darulshifa, Hyderabad, T.S.
Cell No.9849097653

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా జరగాలి : డీసీ జకియా సుల్తానా




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ నవరా త్రి ఉత్సవాలను శోభాయమానంగా, భద్రతా ప్రమాణాలతో జరిగాలని మల్కాజిగిరి సర్కి ల్ ఉపకమిషనర్ జకియా సుల్తానా అన్నారు. బుధవారం ఆమె కార్యాలయంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలపై సమన్వయ సమా వేశం నిర్వచించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి, పోలీసు, రెవెన్యూ, నీటిపారు దల, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, సివ రేజ్ బోర్డ్, ఆర్ అండ్ బి, విద్యుత్, ట్రాఫిక్, ఇతర సంబంధిత శాఖల ఆధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డీసీ జకియా సుల్తా నా మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు శాంతి యుతంగా, సామరస్యంగా జరగాలన్నదే లక్ష్యమని, అన్ని శాఖల అధికారులు, సిబ్బం ది సమన్వయంతో మెలుగుతూ సౌకర్యాల కల్పనకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద ప్రతి రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిం చాలని, చెత్తను నింపేందుకు బ్లాక్ కవర్‌లను ఏర్పాటు చేయాలని, ఆ చెత్తను స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించాలన్నారు. గణేష్ మండప నిర్వాహకులు వినాయక మండపా లు ఏర్పాటు, విగ్రహాలు నిమజ్జనం గురించి పోలీసు శాఖకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. చెట్ల కొమ్మలు తొల గించేందుకు ఆర్టికల్చర్ అధికారి ఉమా మహే శ్వరి చర్యలు తీసుకోవాలని డీసీ ఆదేశించా రు. సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పైన నిమజ్జన ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయా లని ఈఈ లక్ష్మణ్ కి సూచించారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను కోరా రు. ఆరోగ్య సంబంధిత అవసరాల కోసం వైద్య బృందం సిద్ధంగా ఉండాలన్నారు. నిమ జ్జన సమయంలో మద్య పానం అమ్మకాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులను కోరా రు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కార్పొరే టర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్, నేరేడ్ మెట్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ శంకర్ రెడ్డి, అగ్ని మాపక, వైద్య, ఎలక్ట్రికల్, ఆర్టికల్చర్, జల మండలి, ఆర్ అండ్ బి అధికారులు, భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఉడ త నవీన్, హృత్విక్, కిరణ్, కరణం గోపి, చంద్రశేఖర్, మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఆచార్య జయశంకర్ సార్ జయంతి నివాళులు అర్పించిన కార్పొరేటర్ సామల హేమ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా సీతాఫలమండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు అని తెలిపారు. పుట్టుక నీది, చావు నీది, బ్రతుకు అంతా దేశానిది అని చెప్పిన కాళోజీ మాటను నిజం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మారావు వ్యక్తిగత సహాయకులు గోపాల కృష్ణ, బాలాజీ, రవి తదితరులు పాల్గొన్నారు.




# షాపర్స్ స్టాప్ ట్రావెల్ ఎడిట్ విజేతకు స్విట్జర్లాండ్ యాత్ర బహుమతి




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, గిఫ్టింగ్ రంగాల్లో దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందిన షాపర్స్ స్టాప్ మరోసారి వినియోగదారుల మనసు గెలుచుకుంది. 'ట్రావెల్ ఎడిట్' పేరుతో ఈ వేసవిలో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా, హైదరాబాద్‌కు చెందిన చైతన్య మాదల గ్రాండ్ విజేతగా నిలిచి, స్విట్జర్లాండ్‌కు కలల యాత్ర బహుమతిగా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని షాపర్స్ స్టాప్ ఇనార్బిట్ మాల్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రెడ్ కార్పెట్ స్వాగతం, కేక్ కటింగ్, థీమ్ ఫోటో సెషన్, గ్రాండ్ చెక్ విడుదల వంటివి ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ క్యాంపెయిన్‌లో "సమ్మర్ ఈజ్", "ఫ్లై ఇన్ స్టైల్", "బ్రంచ్ బ్రీజ్", "బీట్ రెడీ", "వాండర్ రెడీ" అనే ఐదు ట్రావెల్ మూడ్స్ ఆధారంగా ప్రత్యేక ఫ్యాషన్ కలెక్షన్లు ప్రవేశపెట్టారు. బీచ్ హాలిడేలు, నగర సందర్శనల నుంచి మ్యూజిక్ ఫెస్టివల్స్ వరకు విస్తరించిన స్టైల్స్‌ను వినియోగదారులకు అందించారు. ఈ సందర్భంగా షాపర్స్ స్టాప్ కస్టమర్ కేర్ అసోసియేట్ మరియు చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ జితెన్ మహేంద్ర మాట్లాడుతూ, "మా కస్టమర్ల విశ్వాసమే మా విజయానికి మూలం. 'ట్రావెల్ ఎడిట్' క్యాంపెయిన్ ద్వారా, షాపింగ్‌ను మధురమైన అనుభవంగా మార్చగలిగినందుకు గర్వంగా ఉంది. ఈ విజేతకు స్విట్జర్లాండ్ ట్రిప్ ఇవ్వడం ద్వారా మా కృతజ్ఞతను తెలియజేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇక 500కి పైగా ప్రీమియం బ్రాండ్లు, వ్యక్తిగత షాపర్ సేవలు, ఫస్ట్ సిటిజన్ లాయల్టీ ప్రోగ్రామ్ వంటివి షాపర్స్ స్టాప్‌ను అత్యుత్తమ షాపింగ్ గమ్యస్థానంగా నిలిపాయి. ఈ గ్రాండ్ అవార్డింగ్ ఈవెంట్ పాన్ ఇండియా స్థాయిలో కోల్‌కతా, చెన్నై నగరాల్లో నిర్వహించనున్న శ్రేణి కార్యక్రమాల్లో ఒకటి మాత్రమే.

# డివిజన్‌లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

### వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ రాజి రెడ్డి నగర్ కాలనీ లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్ పనులను వంగ మధుసూదన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి బస్తీ, ప్రతి కాలనీ రహదారులను అధునాతన హంగులతో తీర్చిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు, చంపాపేట్ డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, క్రాంతి కుమార్, బాల్ రెడ్డి, మన్నే శ్రీనివాస్, రాజిరెడ్డి, జైహింద్ రావ్, సోమేశ్వరరావు, బాల్ లింగం సుదర్శన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, నవీన్ కుమార్, బాలయ్య, రామ్ రెడ్డి, హరీష్ రెడ్డి, శ్రవణ్ చారి, డివిజన్ ఆధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతో వ్యాధులు దూరం

### కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : వర్షాకాలంలో విజృంభించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని వేంకటాద్రి నగర్ లో శానిటేషన్ ఎంటామాలజి అధికారులతో కలిసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాన్‌సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రభలుతాయన్నారు. వీటి నివారణ కోసం ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రోడ్లపై కాలనీలో ఖాళీ స్థలాల్లో చేత్తను వేయకుండా స్వచ్ఛ పారిశుద్ధ్య ఆటోలలో చెత్తను వేయాలని ప్రజలను కోరారు..దోమల నివారణకు ఇళ్లలో చెట్ల కుండీలు వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని కాలనీ లోని కాళీ ప్రదేశంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అన్నారు.

### బీజేవైఎం కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా...

# గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ నియామకం



కొండాపూర్,మేజర్ న్యూస్ : బీజేవైఎం కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ నియమితులయ్యారు. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ , రవి కుమార్ యాదవ్ చేతుల మీదుగా సుకుమార్ పటేల్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతం ఆదర్శాలతో, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ , చిత్తశుద్ధితో వ్యవరిస్తానని, డివిజన్ లోని బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యతను ఇచ్చిన బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్ యాదవ్, గంగుల చంద్రశేఖర్ యాదవ్, గంగల రాధాకృష్ణ యాదవ్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అరవింద్, కైతాపురం జితేందర్, బీజేవైఎం నాయకులు తోట్ల భరత్ కుమార్, పిల్లి సాయి కుమార్ , డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలా రాజేందర్ రెడ్డి, శేరి నవీన్ రెడ్డి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అరవింద్ చక్రవర్తి , హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ , కొండాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలా రాజేందర్ రెడ్డి , బీజేవైఎం నాయకులు రాము యాదవ్, సంపత్ పాల్గొన్నారు.




జూబ్లిహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ డివిజన్ బూత్ కమిటీ సమావేశం డివిజన్ ఎలక్షన్ ఇంచార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు..ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు..

**మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

# తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్ సార్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం గౌతంనగర్ లోని జయశంకర్ విగ్రహానికి కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకు లతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ రాష్ట్ర ప్రజల హృదయాలలో జయశంకర్ సార్ కొలువై ఉన్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యకత ను ప్రపంచానికి చాటిన మహోజ్ఞాని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన పాత్ర, పోరాటం మరువలేనిదన్నారు. ప్రొఫె సర్ జయశంకర్ త్యాగాలు మనందరికి ఆద ర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కీశే ప్రొ జయశంకర్ గారి 91వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి పాల్గొని జయశంకర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ, ప్రొ. జయశంకర్ గారు తన జీవితాంతం తెలంగాణ ఆత్మగౌరవం, వనరుల రక్షణ, రాష్ట్ర నిర్మాణం కోసం పాటుపడ్డారని, ఆయన స్ఫూర్తితోనే బీసీ హక్కుల సాధన దిశగా ఈ తరం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిషన్ అసిస్టెంట్ సెక్రటరీ మనోహర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్, రీసెర్చ్ అసోసియేటర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఈ రోజు గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని కమిషన్ ఆయనకు నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించింది. ప్రజా ఉద్యమాలలో గద్దర్ పాత్రను గుర్తు చేస్తూ ఆయన సేవలను కమిషన్ కొనియాడింది. ఇక, కమిషన్ కీలకంగా కోరిన అంశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు ప్రధానంగా ఉంది. రాష్ట్రంలో బీసీల జనాభా 56.36 శాతం గా ఉన్న నేపథ్యంలో, రాజకీయ రిజర్వేషన్లు కూడానూ తగిన స్థాయిలో ఉండాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లు ఆమోదమై గవర్నర్ ద్వారా రాష్ట్రపతి వద్దకు వెళ్లిన సంగతి తెలిసిందే. అంతేకాదు, 2018 చట్టంలోని 50 శాతం పరిమితిని తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు ఆర్డినెన్సులు జారీ చేసినా, గవర్నర్ వాటిని కూడ రాష్ట్రపతి వద్దకు పంపారు. ఇక మరోవైపు రాష్ట్ర హైకోర్టు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఆదేశించడంతో, 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఇంకా స్పష్టత రాకపోవడంతో బీసీ వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వేషన్ల అంశం తేలకపోతే, బీసీలకు అన్యాయం జరిగే ప్రమాదముందని భావిస్తున్నారు. బీసీల ఆకాంక్షలను గౌరవించి, అన్ని రాజకీయ పార్టీలు, పాలకులు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే విధంగా వ్యవహరించాలని కమిషన్ మరియు బీసీ సంఘాలు కోరుతున్నాయి.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన శ్రీ రమణ కాలనీ ఫేస్ 2 నూతన కమిటీ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ శ్రీ రమణ ఫేస్ 2 కాలనీ నూతన అధ్యక్షులు మల్లోజు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వక కలిశారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ ,కంటెస్టెంట్ కార్పొరేటర్ శశిధర్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డిని కలవడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లిక్కి గోవర్ధన్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ అశోక్ గౌడ్ ,విష్ణువర్ధన్ రెడ్డి , పృథ్వి రెడ్డి ,చంద్రమోహన్ మల్లికార్జున్ రెడ్డి,సురేష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకటేష్ నాయక్, కొండల్ రెడ్డి, రాజు, మహేష్, సౌత్ వెంకట్ రెడ్డి, విక్రమ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# శక్తి పంపులు బలమైన త్రైమాసిక ఫలితాలు

## - ఎగుమతులు, సోలార్ విభాగంతో లాభదాయకం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: శక్తి పంపులు (ఇండియా) లిమిటెడ్ జూన్ 2025తో ముగిసిన త్రైమాసికానికి బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ చైర్మన్ దినేష్ పాటిదార్ తెలిపిన ప్రకారం, సౌర పంపులు, ఎగుమతుల ఊపు, మరియు సాంకేతికతలో పెట్టుబడులే కంపెనీ పనితీరు వెనుక ప్రధాన కారకాలు. పి.ఎం కుసుమం పథకంలో 25% మార్కెట్ వాటా ఉన్న ఎస్.పి.ఐ.ఎల్ రూ.1,350 కోట్ల ఆర్డర్ బుక్‌తో ముందంజలో ఉందన్నారు. రూఫ్‌టాప్ సోలార్, ఈ.వి, పారిశ్రామిక విభాగాల్లో విస్తరణతో పాటు, హైతీ, బంగ్లాదేశ్, అమెరికా, మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఎగుమతులు పెరుగుతున్నాయనీ ఆయన తెలిపారు. రానున్న వార్షిక సంవత్సరం 26లో 25%-%30% ఆదాయ వృద్ధి లక్ష్యంగా కంపెనీ రూ.1,700 కోట్ల క్యాపెక్స్ ప్రణాళికను ప్రకటించింది. ఇందులో ఈ.వి మోటార్లు, ఛార్జర్లు, మధ్యప్రదేశ్‌లో 2.2 గిగా వాట్స్ సోలార్ ప్లాంట్ ఉన్నాయి. క్యూ.ఐ.పి ద్వారా రూ.292.6 కోట్లు సేకరించి, మిగతా నిధులను అంతర్గత వనరులు, అప్పుల ద్వారా సమీకరించనున్నారు.

# బాల్య స్నేహం బలమైనది ..




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :బాల్యంలో చిగురించిన స్నేహం అది రోజులు గడుస్తున్నకొద్దీ మహావృక్షంలా బలంగా తయారవుతున్నదనేది అక్షర సత్యం. 25 ఏండ్ల క్రితం పాఠశాలలో కలిసి చదివి, ఆటలు ఆడి ఎంతో ఆనందంగా గడిపిన ఆ క్షణాలు మరువలేము. ఉమ్మడి నల్లగొండ జిల్లా అమ్మనబోలు జడ్పీహెచ్ఎస్ లో తమతో పాటు చదివి పోలీసు శాఖలో ఉన్నత ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్న సిఐ సైదులు ఇటీవల హైదరాబాద్ చైతన్యపరి పోలీస్టేషన్లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టారు. దీంతో అతని స్నేహితులు కె.కృష్ణారెడ్డి, పి.రవి, కె. చిన్నరమేశ్ వి.సురేందర్, గిరిరాజు, కొమ్ము యాదగిరి, ఎం.రవికుమార్ లు బుధవారం ఎస్ హెచ్ ఓ సైదులును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని సైదులును అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

# ఢిల్లీ ధర్నాలో యూత్ కాంగ్రెస్ నేతలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో తలపెట్టిన జంతర్ మంతర్ ధర్నాలో యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం నగరం నుంచి యూత్ కాంగ్రెస్ నేతలు తరలి వెళ్లారు. ఖైరతాబాద్ డిస్టిక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరిధర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కార్వాన్ ఇంచార్జ్ అనీష్ గంగపుత్రలు పాల్గొని ధర్నాకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల హామీ మేరకు బీసీలకు కల్పిస్తున్న న్యాయబద్ధ రిజర్వేషన్లకు బిజెపి అడ్డుపడుతుందని అన్నారు. బిజెపి రెండు నాలుకల ధోరణికి స్వస్తి చెప్పాలని హెచ్చరించారు. బీసీల డిమాండ్ మేరకు బిజెపి 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో పెట్టాలని కోరారు. లేకుంటే తెలంగాణలో బిజెపి పార్టీ భూస్థాపితం అవుతుందని పేర్కొన్నారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ శ్రీ రమణ ఫేస్ 2 కాలనీ నూతన అధ్యక్షులు మల్లోజు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డిని బుధ వారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జనరల్ సెక్ర టరీ లిక్కి గోవర్ధన్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అశోక్ గౌడ్ ,విష్ణువర్ధన్ రెడ్డి , పృథ్వి రెడ్డి ,చంద్రమోహన్ మల్లికార్జున్ రెడ్డి,సురేష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకటేష్ నాయక్, కొండల్ రెడ్డి, రాజు, మహేష్, సౌత్ వెంకట్ రెడ్డి, విక్రమ్ రెడ్డి లు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో

## సీసీ రోడ్డు నిర్మాణం : మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్డు వేయిస్తున్నానని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఓల్డ్ మల్కాజిగిరి ముస్లిం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భం గా ఆయన స్థానికులను కలిసి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ బస్తీలో

నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను పరిశీలించారు. అనంతరం జగదీష్ గౌడ్ మాట్లాడుతూ..స్థానికంగా నెలకొన్న సమస్య లను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు ని వెళ్ళి ఆయన సహకారంతో వాటిని పరి ష్కరిస్తున్నట్లు చెప్పారు. గతంలో తాను ముస్లిం బస్తీలో పర్యటించినప్పుడు రోడ్డు కావాలని తనను అడిగారని, వెంటనే ఈ సమ స్యను తాను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళి నిధులు తీసుకుని వచ్చి రోడ్డు వేయిస్తు న్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో సాధ్యమైనంత త్వరగా ఈ రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకు ని వస్తానని జగదీష్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జలీల్, ఖాదర్, ఇబ్రహీం, అష్రాఫ్, అహ్మద్, హబీబ్, జమీల్, వినోద్, రఫీక్, సలీమ్, దావూద్, సాజిద్, సల్మాన్, ఆరిఫ్, సమాద్, ముబీన్, ఫైసల్, ఫర్హాన్, మొహమ్మద్, ఇక్బాల్, గౌస్, అలీమ్, చాంద్ బీ, జాన్,నసీమ్,మహ్మదాబీ, నస్రీన్, కరీమా తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మాస్త్రం లాంటి సమాచార హక్కు చట్టాన్ని వాడుకోవాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి ప్రభుత్వంలోని అవినీతిని ఎదుర్కోవడానికి ప్రజలను ప్రోత్సహించడం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ముఖ్య ఉద్దేశమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డా.చంటి ముదిరాజ్ అన్నారు. బుధవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా , గ్రేటర్ హైదరాబాద్ జిల్లా సభ్యులు ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యాచరణ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అనేది సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడానికి, పౌరులకు సమాచారాన్ని పొందే హక్కును ఉపయోగించడంలో సహాయపడటానికి ఏర్పడిన కమిటీ అన్నారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, సమర్ధవంతంగా అమలు చేయడానికి, పర్యవేక్షించడానికి ప్రభుత్వంతో కలిసి కమిటీ పనిచేస్తుందన్నారు. ఈ సదస్సుకు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ అధ్యక్షత వహించారు. కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.దిలీప్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపినాథ్ కట్టెకోల, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై.కార్తీక్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సావోజు శృతి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఈఢుల కిరణ్ కుమార్,రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పి.రాజు గౌడ్, ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి ప్రవీణ్, శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి దీపక్ కుమార్ కులకర్ణి, కొండయ్య, కందుకూరి రాములు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.గణేష్, కార్యదర్శి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా సాహిత్య వికాసానికి కృషి చేసిన 'పోతుకూచి'

ముషీరాబాద్,మేజర్న్యూస్ :విశ్వసాహితీ, అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళనం(ఏబీబీఎస్ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో కళాప్రపూర్ణ డా.పోతుకూచి సాంబశివరావు 8వ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమం అశోక్నగర్ కల్చరల్ ,వెల్ఫేర్ అసోసియేషన్ లో నిర్వహించారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డా.టి.గౌరీశంకర్, ఏబీబీఎస్ఎస్ అధ్యక్షులు ఆచార్య కడారి సత్యమూర్తి, వంశీ సంస్థల అధినేత డా.వంశీరామరాజు, 'నేటినిజం' సంపాదకులు బైసా దేవదాస్, 'సాహితీకిరణం' సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, ఆచార్య డా.కసిరెడ్డి వెంకటరెడ్డి భారతీయ సాహిత్యపరిషత్ పూర్వ అధ్యక్షులు,-అతిథులుగా హాజరయ్యారు. విశ్వసాహితీ జాయింట్ సెక్రటరీ తంగిరాల చక్రవర్తి, విశ్వసాహితీ సెక్రటరీ గోళ్ళమూడి పద్మావతి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.ఈ సందర్భంగా సామాజిక అంశాలపై కవిసమ్మేళనం జరిగింది. డా.పోతుకూచి స్మారక సంచిక 'విశ్వరచన' సావనీర్ను ఆవిష్కరించారు. టి.గౌరీశంకర్ మాట్లాడుతూ 90సంవత్సరాల



పరిపూర్ణ జీవితాన్ని పోతుకూచి జీవించారని అన్నారు.పోతుకూచి దశావతారాలుగా తన ప్రతిభ చూపారని కథా రచయిత, కవి, నాటక రచయిత, నటుడు, రాజకీయనేత, సంస్థ అధినేత, పత్రికాస ంపాదకుడు, న్యాయవాది , ఆధ్యాత్మి కత..ఇలా పలు అంశాలపై పోతుకూచి బహుముఖప్రజ్ఞ చూపారని అన్నారు. వంశీరామ రాజు మాట్లాడుతూ పోతుకూచి జయంతిని పురస్కరించుకుని తాము ఓ అవార్డును అందిస్తామని సంస్థ ఈ అవకాశాన్ని ఉపయోగిం చుకోవాలనికోరారు.పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ పోతుకూచి విశ్వరచన పత్రిక ద్వారా గొప్పసాహితీసేవ చేసారని అన్నారు. పత్రికా నిర్వహణకు పోతుకూచిని తాను మార్గదర్శకంగా చేసుకున్నానని,పోతుకూచి సూచనలను తాను మార్గదర్శకంగా తీసుకున్నానని బైసాదేవదాసు పేర్కొన్నారు. కసిరెడ్డి మాట్లాడుతూ పోతుకూచి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని ఓ కవిత ద్వారా వివరించారు. తంగెళ్ళపల్లి, పొన్నం రాజయ్యగౌడ్, లలిత, పెద్దూరి వెంకటదాసు, ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి, లలితాచండీ, రవీంద్ర,సత్యభాస్కర్ తదితరులు కవిసమ్మేళనంలో కవితాగానం చేసారు.తెలుగు భాషా సాహిత్యవికాసానికి పోతుకూచి విశేష కృషిచేసారని సాహితీవేత్తలు ఘననివాళులు అర్పించారు.

## వరద నీటి కాలువ నిర్మాణం పనులను పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు నుండి చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు వరకు నూతనంగా వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను ఎస్ ఎన్ డి పి అధికారులు, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డితో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పటేల్ చెరువు నుండి గంగారం చెరువు వరకు, వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం వరద నీటి కాల్వ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను ఎస్ఎన్డిపి అధికారులతో కలసి పరిశీలించడం జరిగిందని, వరద నీటి కాలువ నిర్మాణం పనులను త్వరలో ప్రారంభించి పూర్తిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి డిఈ ధీరజ్, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్వర్గీయ ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమానికి మౌలిక ఆధారంగా నిలిచిన జయశంకర్ సేవలను గుర్తు చేస్తూ న్యాయవాదులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవి కిషోర్, ప్రధాన కార్యదర్శి రమణ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి షావుకారి శ్రీనివాస్, న్యాయవాదుల సహకార సంఘం మాజీ సభ్యులు చింతల కృష్ణ, కాంగ్రెస్ లీగల్ సెల్ కార్యదర్శి పట్లోల అశోక్ రెడ్డి, హనీఫ్ ఖాన్, గంపా వెంకటేశం, అమర్ గుప్త తదితరులు




పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాపనకు ఆచార్య జయశంకర్ గారి ఆలోచనలు, త్యాగాలు ప్రధాన బలంగా నిలిచాయని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన గౌరవం అవుతుందని, సమాజంలో సామాజిక న్యాయం, ప్రాంతీయ సమతుల్యత కోసం ఆయన భావజాలాన్ని కొనసాగించాలని అభిప్రా యపడ్డారు.జయంతి సందర్భంగా న్యాయవాదులు పుష్పాంజలులు ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

## జలమండలిలో ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రధాన ప్రొ.జయశంకర్ జయంతి వేడుక ఖైరతాబాద్లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పాల్గొని ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించిన స్వాప్నికుడు ప్రొ.జయశంకర్ అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్- 2 ప్రవీణ్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు, జీఎంలు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల విద్యార్థులకు అథ్లెటిక్ క్రీడల్లో స్వర్ణ విజయాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థులు గెలిచిన రెండు స్వర్ణ పతకాలు గర్వకారణంగా నిలిచాయి. హన్మకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 3, 4 తేదీల్లో జరిగిన ఈ పోటీల్లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మహబూబ్ నగర్ జిల్లా కోయిల్కొండ బీసీ గురుకుల కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న కె. శివకుమార్ 200 మీటర్లు మరియు 400 మీటర్ల పరుగు పోటీల్లో రెండు స్వర్ణ పతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలోని బీసీ గురుకుల కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్లో చదువుతున్న భరత్ 600 మీటర్ల పరుగు పోటీలో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు. విజేత విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్, ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీ తిరుపతి అభినందించారు. క్రీడా రంగంలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న స్టేట్ స్పోర్ట్స్ పాలసీ ఫలితాలిస్తోందని వారు తెలిపారు. "తెలంగాణ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెరిసేలా క్రీడల్లో శిక్షణ ఇస్తున్నాం. ఇటీవల జరిగిన సెయిలింగ్ పోటీల్లోనూ బీసీ గురుకుల విద్యార్థులు పతకాలు సాధించారు. విద్యార్థుల ఆసక్తిని బట్టి వారికి అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం, ఆర్థిక సహాయం అందిస్తున్నాం" అని ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు అన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కి ఘన నివాళి




హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా హయత్ నగర్ డిగ్రీ కాలేజ్ లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. బుధవారం రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్ బాబు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అక్కడ మీకు కోఆర్డినేటర్ నరసింహ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వికాసం లేని చోట సమాజ వికాసం జరగదు

## కార్పోరేట్ విద్యా నియంత్రణ జె.ఎ.సి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవిద్య వికాసం లేని చోట సమాజ వికాసం జరగదని కార్పోరేట్ విద్య నియంత్రణ జె.ఎ.సి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి విద్య ఒక చోదక శక్తిగా పని చేస్తుందని ప్రతి ఒక్కరికి ఉచిత నిర్బంధ సమాన విద్య ప్రభుత్వమే ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి సందర్భంగా హస్తినాపురం చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా చెన్నోజు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలకు విరుద్ధంగా విద్య ప్రైవేట్ పరమై కార్పోరేట్ కబంధ హస్తాల్లో విలవిల లాడుతుందని ప్రభుత్వాలకు విద్యపై చిత్తశుద్ది లేక పాఠశాల విద్య నుండి ప్రైవేట్ యూనివర్శిటీల వరకు పెద్ద ఎత్తున విద్యా వ్యాపారం జరుగుతుందని పేదలకు విద్య ఆర్థిక భారమై విద్యకు దూరమవుతున్నారని దీనిని అడ్డుకోవడానికి తెలంగాణలో ప్రతి పౌరుడు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కార్పోరేట్ విద్యను తెలంగాణ పొలిమేర దాటించాలని, ప్రైవేట్ విద్యను రద్దు చేసి ప్రభుత్వమే విద్యను నిర్వహించాలన్నారు. విద్య వికాసం లేని చోట సమాజ సమాజ వికాసం జరగదని ఈ సందర్భంగా చెన్నోజు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ గంగుల నరసింహారెడ్డి, బచ్చు రామక్రిష్ణ, యోగేష్ యాదవ్, పొదిళ్ల శ్రీనివాస్, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏ కాలనీకి ముంపు సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటాం

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఏ కాలనీకి ముంపు సమస్యరాకుండా తగిన చర్యలు తీసుకుంటామని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని సాగర్‌హౌజింగ్ కాలనీ, శ్రీపురం కాలనీ, హరిహరపురం కాలనీ, బిఎన్‌రెడ్డినగర్, లుంబిని పార్క్, వినూత్న ఎన్‌క్లేవ్, గ్రీన్ సిటీ కాలనీ, స్వామి నారాయణ కాలనీలలో గత కొంత కాలంగా వర్షపు నీరు, మురుగు నీరు చేరి కాలనీలలో విపరీతమైన దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు కార్పోరేటర్ దృష్టికి తీసుకురావడ ంతో బుధవారం కార్పోరేటర్ వివిధ కాలనీలకు సంబందించిన సంక్షేమ సంఘం ప్రతినిదులతో అటవీ శాఖ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిత్వరలోనే ఏ కాలనీకి ఇబ్బంది కలుగకుండా వీలైనంత త్వరగా స్ట్రామ్ వాటర్ డ్రైన్, డ్రైనేజీ పైప్ లైన్ నిర్మించుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ఏ కాలనీ కూడా ముంపు సమస్యకు గురికాకుండా శాశ్వత పరిషాకరం కోసం జలమండలి, జిహెచ్ఎమ్‌సి అధికారులతో సమీక్ష నిర్వహించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్ఆర్ఓ కసనా నాయక్, జలమండలి డిజిఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, హరిహరపురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య, వెంకటేశ్వర స్వామి ఆలయం చైర్మన్ పద్మారెడ్డి,



సాగర్‌హౌజింగ్ కాంప్లెక్స్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఫేస్-2 అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, దేవీ పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, లుంబిని ఎలైట్స్ కాలనీ అధ్యక్షులు సునీల్‌రెడ్డి, అఖిలాండేశ్వరి కాలనీ అధ్యక్షులు సోమేశ్వర్‌రావు, శ్రీపురం కాలనీ ప్రతినిధి నరసింహారెడ్డి, సందీప్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేశ్వర్‌రావు, లక్ష్మినర్సింహ్మా స్వామి టెంపుల్ వైస్‌చైర్మన్ శ్రీధర్‌రావు, శ్రీ పురం కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, ట్రెజరర్ కసిరెడ్డి జంగయ్య, జనార్ధన్‌రెడ్డి, కాంతారావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం వేసిన గొప్ప నాయకుడు జయశంకర్ సార్ : మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను దేశం మొత్తం ముందుంచిన డా. జయశంకర్ ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, తెలంగాణకు సమగ్ర అభివృద్ధి తీసుకురావడమే ఆయనకు మనము అర్పించే నిజమైన నివాళి అని వివేకానంద డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో డాక్టర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్న అనే విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగా నిలిచిన డా. జయశంకర్ గారు చూపిన మార్గంలోనే నడవల అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని ఆయన ఆశయాలే మా ప్రేరణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం వేసిన గొప్ప నాయకుడు జయశంకర్ అని కొనియాడార. ఆయన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం అంకితం చేశారని ఆఖరి శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నాయకుడు జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన ఆలోచనలు, శాస్త్రీయ విశ్లేషణలు, ఉద్యమ పటిమ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆయన పాత్ర అపూర్వమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, బాబు, పర్వతాల సతీష్,తీగల కృష్ణారావు, మోహన్ రావు, విద్యాసాగర్, అఖిల్, వాసు,ప్రవీణ్, కేబుల్ రమేష్, రాజు , వెంకటేశ్వరరావు, రవీందర్ రావు, బచ్చు హరీష్, సంతోష్, నరహరి గౌడ్, హరీష్ నవీన్ , రాధిక అనిత, శ్రావణి, శైలజ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో జన్మభూమి కాలనీ లో జోగిని నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పలహారంబండి ఊరేగింపు కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయ కిషన్ తో కలిసి జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో తెలంగాణ అనేక గ్రామాల్లో ఎల్లమ్మ పోషమ్మ తల్లులు కొలవడం బోనాలు సమర్పించడం ఆనవాహితి అని అన్నారు. ఎలమ్మబండ ప్రాంతంలో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించడం ఈ ఊరేగింపులో నన్ను ఆహ్వానించడంఅదృష్టంగా భావిస్తు అమ్మవారి కృప మన అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి, మహేష్, రవీందర్, వెంకటకృష్ణ, సుధాకర్, గిరి తదితరులు పాల్గొన్నారు .



# 'మహిళలు -శ్రమశక్తి' పై కథలకు ఆహ్వానం-భండారు విజయ



ముషీరాబాద్,మేజర్న్యూస్ : 'మహిళలు-శ్రమశక్తి ' అనే అంశంపై కథాసంకలనం కోసం కథలను మహిళా రచయితల నుండి ఆహ్వానిస్తున్నట్లు సంపాదకురాలు భండారు విజయ ఓ పత్రికాప్రకటనలో కోరారు. సెప్టెంబర్10లోపు మెయిల్ చేయాలని కోరారు. కథలు 6-7పేజీలు ఉండాలని తెలిపారు. మోహిని డాట్ బండారు ఎల్ ది రేట్ ఆఫ్ జీమెయిల్ డాట్ కామ్‌కు మెయిల్ చేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకోసం 88019 10908 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

### బీసీల కోసం కాదు... ముస్లిం ఓట్ల కోసమే కాంగ్రెస్ ధర్నా



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఈ రోజు జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ధర్నా అసలైన ఉద్దేశ్యం బీసీల హక్కుల పరిరక్షణ కాదని, ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్ల అమలే లక్ష్యంగా సాగిందని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను పక్కన పెట్టి మైనారిటీ ఓట్ల కోసమే కాంగ్రెస్ పని చేస్తోందని వారు ఆరోపించారు. బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమా మహేందర్ మాట్లాడుతూ, "కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అందులో 10 శాతం ముస్లింలకు కట్టబెట్టేందుకు చూస్తోంది. అంటే బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే దక్కుతుంది," అని విమర్శించారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చెరుకుల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, "బీసీలకు అగ్రహక్కులు కల్పిస్తామన్న పార్టీ, ఇప్పుడు ముస్లిం డిక్లరేషన్ అమలుకే మొగ్గు చూపుతోంది. అందుకే ఈ ధర్నాకు బీసీల మద్దతు కనిపించలేదు," అని పేర్కొన్నారు. ఘోర మోసం%ౌ% బీసీలే నమ్మిన పార్టీ మాట తప్పింది బీజేపీ నేతలు మాట్లాడుతూ, "50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీని ప్రధాని చేయలేకపోయింది. ఉమ్మడి రాష్ట్రాల్లోనూ బీసీ ముఖ్యమంత్రులు లేకుండానే పరిపాలించింది. ఇప్పుడు బీసీలను మోసం చేస్తూ, ముస్లిం ఓట్ల కోసమే ముస్లిం రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తోంది," అని విమర్శలు గుప్పించారు. బీజేపీ జియాగూడ కార్పొరేటర్ బోని దర్శన్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ డిగన్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింగ్ రావు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మనీష్ జాయిన్ లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ హక్కుల కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుంది బీజేపీ నేతలు స్పష్టం చేశారు "బీసీలకు తగిన ప్రాధాన్యం ఇచ్చే పార్టీ బీజేపీ మాత్రమే. దేశానికి తొలి బీసీ ప్రధానిని ఇచ్చిన ఘనత బీజేపీదే. ఇప్పటివరకు 27 మంది బీసీ మంత్రులుగా, అనేక రాష్ట్రాల్లో సీఎంలుగా ఉన్నారు. బీసీ హక్కుల కోసం బీజేపీ నిస్వార్థంగా పోరాడుతుంది," అని పేర్కొన్నారు.




ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్ నగర్ డివిజన్ హిమాయత్ నగర్ కు చెందిన సౌఫ్రు బేగం కి బ్రెయిన్ ట్యూమర్ కు మల్లారెడ్డి హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున 60,000/- రూపాయల సీ. ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కుని వారి కుటుంబ సభ్యులకు ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమం లో తాజ్ ఖాన్, సయ్యద్ జావిద్ తదితరుకు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ హైదరాబాద్**

# మహిళలకు షీ టీమ్స్ అండ : సిపి జి.సుధీర్ బాబు

## 187 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్



ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి: బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు,కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని,బాలికలను మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ,వారిని,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని తెలిపారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యం లో ఈవ్ టీజర్లకు ఈరోజు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 187 (మేజర్స్-80 ,మైనర్స్-107) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్‌బి నగర్ సిపి క్యాంపు కార్యాలయం (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు)లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల 16 నుండి 31తేదీ వరకు 217 పిర్యాదులు అందయన్నారు. అందిన ఫిర్యాదులు ఫోన్ల ద్వారా వేదించినవి -36, వేదించినవి-82 , నేరుగా వేదించినవి %-% 99, క్రిమినల్ కేసులు-4, పెట్టి కేసులు-53,133 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఉమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషారాణి తెలిపారు. ముఖ్యమైన కేసులు :

**ప్రేమ, పెళ్లి పేరుతో వేదిస్తున్న వ్యక్తి అరెస్టు :** షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు, కార్పొరేట్ కంపెనీలో పని చేస్తున్న ఒక యువతికి అదే కంపెనీ లో పనిచేస్తున్న ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడినది. ఆ వ్యక్తి ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఆమెను వేదించాడు, ఒక వేల ఒప్పుకోకపోతే ఆమె వ్యక్తిగత ఫోటోలను మర్ఫింగ్ చేసి అందరికీ పంపిస్తానని బెదిరించాడు. ఈ విషయమై సదరు యువతి షీ టీమ్ ని సంప్రదించగ నిందితుణ్ణి ని అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

**మహిళను వేదిస్తున్న వ్యక్తి అరెస్టు:** అందిన పిర్యాదు మేరకు ఒక మహిళకు అదే ప్రాంతంలో నివసించే నిందితుడి తో పరిచయం ఏర్పడినది. తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. తరువాత ఆమెకు ఫోన్లు చేస్తూ, ఇబ్బంది కరంగా మాట్లాడుతూ,ఆమెతో అసభ్యంగా మాట్లాడుతూ ,మానసికంగా వేధిస్తున్నాడు. ఆమె ఫోన్ మాట్లాడకపోతే పని చేసే దగ్గరికి వచ్చి గొడవ చేస్తానని బెదిరించాడు. దీంతో బాదితురాలు ఈ విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపారు.

**యువతిని వేదిస్తున్న వ్యక్తి అరెస్టు:** ఒక ఒక యువతి డిగ్రీ కాలేజీ లో చదువుతుంది. ఆమె ఉండే ప్రాంతంలో నివసించే నిందితుడి తో పరిచయం ఏర్పడినది. తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. అతనిని ప్రేమించాలని, లేదంటే ఫోటోలు మర్ఫింగ్ చేసి అందరకి పంపుతానని బెదిరించేవాడు. అంతే కాకుండా ఆమె చదివే కాలేజీకి వెళ్ళి ,ఆమె ఫోన్ మాట్లాడకపోతే కాలేజీ దగ్గరికి వచ్చి అందరి ముందు నివ్వు ప్రేమించట్లేదని గొడవ చేస్తానని బెదిరించాడు. దీంతో బాదితురాలు ఈ విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపారు.

**బస్ స్టాండ్ లో న్యూసెన్స్ పోకిరీలు అరెస్టు:**
భువనగిరి బస్ స్టాండ్ వద్ద న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ భువనగిరి అక్కడికి చేరుకొని న్యూసెన్స్ చేస్తున్నా యువకుడిని అదుపులోకి తీసుకొని అతని పై భువనగిరి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

**అవగాహన కార్యక్రమాలు :** గత నెల తేదీ 16 నుండి 31 తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 66 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12110 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

మెట్రో-రైల్ డెకాయ్‌ఆపరేషన్స్:రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (5) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా ఫైన్ వేయించినట్లు తెలిపారు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి టి. ఉషా రాణి, ఇన్స్పెక్టర్లు ఎం.ముని, జె.హానుమంతు జి. అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# హైవేపై ఇరుకు ప్రాంతం..!

**- హయత్ నగర్ సాయిబాబా ఆలయం వద్ద అడ్డుగా స్తంభం**



హయత్ నగర్, మేజర్ న్యూస్ః విజయవాడ- హైదరాబాద్ హైవే రహదారిపై తొర్రూరుకు వెళ్లే హయత్ నగర్ పాత రోడ్డు చౌరస్తా ఎప్పుడూ ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడ ఉన్న భారీ స్తంభంతో ఎలాంటి ఉపయోగం లేకుండా ఉండడమే కాకుండా వాహనాలు మళ్లేందుకు అడ్డంకిగా మారింది. ఇక్కడే బస్టాండ్, రాజీవ్ గాంధీ విగ్రహం ఉండడంతో ఇరుకుగా ఉంటుంది. సర్వీస్ రోడ్డు విస్తరణకు కూడా ఇబ్బందిగా మారింది కూడా. అసలే ఇరుకు ప్రాంతం కావడంతో భారీ స్తంభం ఉండడంతో వాహనాలు మళ్లేందుకు, చాలా ఇబ్బందిగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఇదే విషయమై గతంలో ట్రాఫిక్ సీఐ,గట్టు మల్లు,, రోడ్డు, రవాణా శాఖ, మున్సిపల్ శాఖలకు ఫిర్యాదు కూడా చేశారు. అయినా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. హైవే రోడ్డు విస్తరణ పనుల్లో తీసివేయవచ్చని భావించినా, ఆ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియదు కాబట్టి, అధికారులు తక్షణం ఈ భారీ స్తంభాన్ని అడ్డుగా తీసివేసి తాత్కాలికంగా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# లింగంపల్లిలో రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య



చందానగర్,మేజర్ న్యూస్ : రైలు కిందపడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లింగంపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ పిడుగురాళ్లకు చెందిన బ్రహ్మారెడ్డి(27) కేపీహెచ్ బీ కాలనీలో పీజీ హాస్టల్ లో ఉంటూ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు.కాగా రోజులు గడుస్తున్నా ఉద్యోగం రావట్లేదని గత కొంతకాలంగా మనస్థాపానికి గురవుతున్న బ్రహ్మారెడ్డి తీవ్ర మనోవేదనకు గురైన బ్రహ్మారెడ్డి తాను ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నానని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. అనంతరం లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జేమ్స్ హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్లాబ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీలో ఉన్న శ్రీ దక్షిణ ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా చేపట్టబోయే స్లాబ్ నిర్మాణం పనులకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ దక్షిణ ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా చేపట్టబోయే స్లాబ్ నిర్మాణం పనులకు భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని , దేవాలయం లో భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం అభినందనీయం అని, స్లాబ్ నిర్మాణం పనులు త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని , నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలియచేశారు. ఆలయ అభివృద్ధి లో తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలి పారు. ఈ కార్య క్రమంలో నాయకులు , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా మహిళా సేవిక 'సావన్ కీ సైర్'




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ మహిళా సేవిక అత్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'సావన్ కీ సైర్' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. తొలుత లోటస్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆ తర్వాత అగ్రసేన్ మహారాజ్ పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. 'సావన్ కీ సైర్' సందర్భంగా ఆటలు, రుచికరమైన వంటకాల ఏర్పాటు, ఇతర వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కార్యక్రమాలను ఎంతగానో ఆస్వాదించడంతో వేడుక విజయవంతంగా ముగిసింది. అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా జీ, ఉపాధ్యక్షులు రూపేష్ అగర్వాల్ జీ, ఐపిపి మనీష్ అగర్వాల్ జీ కూడా ఈ 'సావన్ కీ సైర్' కార్యక్రమంలో పాల్గొనినిర్వహణను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు డింపుల్ అగర్వాల్, ఉపాధ్యక్షురాలు రాజ్ అగర్వాల్, కార్యదర్శి అంజు అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సీమా అగర్వాల్, కోశాధికారి రిధిమా అగర్వాల్, కేంద్ర కమిటీ సభ్యురాలు నిధి అగర్వాల్ మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొన్నట్లు అధ్యక్షురాలు డింపుల్ అగర్వాల్ వెల్లడించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

సూర్య
www.suryaa.com



# సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై పారా సైక్లిస్టులు ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్

### - వివక్ష, నిర్లక్ష్యం, పక్షపాత వైఖరికి వ్యతిరేకంగా



హైదరాబాద్, 6 ఆగస్టు 2025: సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఐ) అనుసరిస్తున్న వివక్ష, నిర్లక్ష్యం, పక్షపాత వైఖరికి వ్యతిరేకంగా భారత పారా సైక్లిస్టులు ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అంతర్జాతీయ పతక విజేత ఆర్యవర్ధన్ చీలంపల్లి నేతృత్వంలో భారతదేశానికి చెందిన ప్రముఖ పారా సైక్లిస్టులు ఈ రిట్ పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా ఆర్యవర్ధన్ మాట్లాడుతూ అర్హత సాధించినా ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి అవకాశం ఇవ్వలేదన్నారు. దీంతో ఆసియా గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్‌లలో పాల్గొనే అవకాశాలు తప్పిపోయే ప్రమాదం ఉందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదును ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి పంపించడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఇది మా కోసం కాదని, భారత్‌లో పారా స్పోర్ట్స్ భవిష్యత్తు కోసం న్యాయం కోరుతున్నామని పేర్కొన్నారు. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై స్వతంత్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవస్థలో ఉన్న అవినీతికి చరమగీతం పాడాలని కోరారు.పారా సైక్లిస్టులు ప్రస్తావించిన ముఖ్య సమస్యలు.. 2026 పారా సైక్లింగ్ వరల్డ్ కప్‌కు బిడ్ వేయడాన్ని అధికారులు నిరాకరించడం, అథ్లెట్లు క్లాసిఫికేషన్ ప్రక్రియలో ఆలస్యం వల్ల ఎనిమిది పతకాలు కోల్పోవడం, ట్రయల్స్ లేకుండా అధికారులు తమ పిల్లలను పంపించడం, పారా సైక్లిస్టుల విజయాలను అధికారిక ప్లాట్‌ఫాంలపై నమ్మదగని విధంగా పెట్టకపోవడం, తప్పులను అంగీకరించినా, రాతపూర్వకంగా బాధ్యత తీసుకోకపోవడం తదితర ఉన్నాయి. 1. ఆలస్యమైన డాక్యుమెంట్ల వల్ల 8 పతకాలు కోల్పోవడం: అథ్లెట్ల క్లాసిఫికేషన్ దాఖలులో ఆలస్యంగా జరిగింది. దీంతో నలుగురు పారా సైక్లిస్టులు ఆసియన్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనలేకపోయారు. ఫలితంగా ఎనిమిది పతకాల వచ్చే అవకాశం చేజారింది. 2. 2026 పారా సైక్లింగ్ వరల్డ్ కప్‌ను భారత్ హోస్ట్ చేయడానికి నిరాకరణ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్దతు ఇచ్చినా భారత పారా సైక్లిస్టులకు పారాలింపిక్ క్వాలిఫికేషన్ అవకాశాలు కల్పించే ఈ అవకాశాన్ని సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్లక్ష్యంగా వదులుకుంది. 3. చాంపియన్‌షిప్ వేదిక మార్పులో యాక్సెసిబిలిటీ నిర్లక్ష్యం: హైదరాబాద్‌లో జరగాల్సిన ఈవెంట్‌ను హర్యానాకు మార్చారు. పారా అథ్లెట్ల అభ్యంతరాలు పట్టించుకోలేదు. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ కుమారుడికి అనుకూలంగా మార్చారు. చివరికి ఈవెంట్ కూడా రద్దయింది. 4. పారా అథ్లెట్ల విజయాలకు గుర్తింపు ఇవ్వకపోవడం: ఆసియన్ చాంపియన్‌షిప్‌లో భారత పారా సైక్లిస్టులు ఎనిమిది పతకాలు గెలుచుకున్నారు. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వాటిని పట్టించుకోలేదు. అదే సమయంలో సాధారణ క్రీడాకారుల కాంస్య పతకాలపై మాత్రం ఆడంబరంగా ప్రచారం చేసింది. 5. జట్టు ఎంపికలో పక్షపాతం: కమిటీ చైర్మన్ తన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అర్హత లేని తన కుమారుడిని ట్రయల్స్ లేకుండా యూసీఐ అనుమతి లేకుండా అంతర్జాతీయ ఈవెంట్‌కు పంపించారు. 6. కేవలం క్షమాపణలే – రాతపూర్వకంగా బాధ్యత తీసుకోకపోవడం:



అధికారిక సమావేశాల్లో తప్పు చేసినట్టు ఒప్పుకున్నారు. కానీ సమస్యలను సరిచేయలేదు. కోచ్ ఆదిత్య మెహతాకు పదవి ఇవ్వడానికి ముందుకు వచ్చింది. అందుకు ఆయన తిరస్కరించారు. 7. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో కుటుంబ పరిపాలన: చైర్మన్, ఆయన కుమారుడు, కోడలు ముగ్గురూ కీలక పదవుల్లో ఉండటం వల్ల స్వప్రయోజనాల కోసం వ్యవస్థను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. 8. ఫిర్యాదులు అదే అధికారుల వద్దకు తిరిగి పంపడం: ఎస్ఏఐ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), క్రీడా మంత్రిత్వ శాఖకు పంపిన ఫిర్యాదులు, ఆశ్చర్యకరంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి పంపించడం. 9. వచ్చే పోటీలు కూడా అడ్డుకోవడం: 2025లో బెల్జియం, ఇటలీలో జరిగే వరల్డ్ కప్‌ల్లో పాల్గొనడానికి అవసరమైన అథ్లెట్ ఎంట్రీలను సీఎఫ్ఐ ఆలస్యంగా పంపించింది. దీని వల్ల భారత పారా సైక్లిస్టులు ఆ అవకాశాలు కోల్పోయారు. 10. ఆధారాలను కావాలనే తొలగించడం: అధికారిక వాట్సాప్ గ్రూపుల్లోని ముఖ్యమైన సందేశాలు, పారా సంబంధిత అప్‌డేట్స్ కావాలనే డిలీట్ చేయబడ్డాయి. విషయం బయటపెట్టే వారుంటారని, వారు సాక్ష్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు.

# “ఢిల్లీ ధర్నా బీసీల కోసం కాదు, రాజకీయ హంగామా కోసం”

### తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: “బీసీల హక్కుల కోసం ఢిల్లీలో జరుగుతున్న ధర్నాలు వాస్తవంగా పార్టీ అగ్రనాయకత్వం దృష్టిలో పడే పబ్లిక్ రిలేషన్స్ స్టంట్లే తప్ప, న్యాయసాధనకు సంబంధించినవి కావు” అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని చట్టబద్ధంగా పరిష్కరించే మార్గం ఉన్నప్పటికీ, ప్రభుత్వం అదే దిశగా అడుగులు వేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**“వాస్తవ మార్గం కోర్టులదే”..** “ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, సుప్రీంకోర్టులో రిట్ ఆఫ్ మండమస్ అక్కడి నుంచే న్యాయం పొందే మార్గం వెతుక్కోవాలి. ఆర్టికల్ 143(1) ప్రకారం రాష్ట్రపతి సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో, త్వరిత నిర్ణయం కోసం చట్టబద్ధంగా ముందుకెళ్లవచ్చు. కానీ జంతర్ మంతర్ వద్ద %ఝుస్త్రవస% ధర్నాలు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకాలుగా మారుతున్నాయి” అని ఆయన వ్యాఖ్యానించారు.

**“కాళేశ్వరం కోసం 16 నెలలు %–% బీసీల అధ్యయనానికి ఒక్క నెల!”...** కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర అధ్యయనం పేరుతో 16 నెలల పాటు కమిషన్ ఏర్పాటు చేసి నివేదిక సమర్పించిన ప్రభుత్వం, బీసీల రిజర్వేషన్లపై కమిషన్‌లకు కేవలం కొన్ని రోజుల్లో నివేదికలు ఇవ్వాలంటూ గడువులు విధించడం వెనుక అసలైన ఉద్దేశమేంటో బహిరంగం కావాలంటూ డా. వకుళాభరణం డిమాండ్ చేశారు. “బుసాని వెంకటేశ్వర్‌రావు కమిషన్‌కు కేవలం ఒక నెల గడువు ఇచ్చిన విషయాన్ని %+ూ చీశీ%.49లోనే పేర్కొన్నారు. ఈ నివేదికలు పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు ఉంచలేదు?” అంటూ ప్రశ్నించారు.

**“కమిషన్‌లు, నివేదికలు %–% ప్రజల ముందుకు ఎందుకు రావడం లేదు?”..** బీసీ కమిషన్‌లు, %ాజుజుజ్యూజ% సర్వేలు, జస్టిస్ సుధర్షన్ రెడ్డి నివేదికలన్నీ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై ఉన్నప్పటికీ, అవి పబ్లిక్ డొమైన్‌లో లేవని, ఇది ప్రభుత్వం అసలు రంగును బయటపెడుతుందన్నారు. రాజకీయ మైకింగ్ షోలు కాదు, చట్టబద్ధంగా, పారదర్శకంగా నడవాల్సిన సమయం ఇదని సూచించారు.

**“తమిళనాడు తీర్పు %–% రాష్ట్రపతి, గవర్నర్ అధికారాలపై స్పష్టత”...** ఇటీవల సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో గవర్నర్‌లకు నిరవధికంగా బిల్లులను నిలిపివేసే హక్కు లేదని స్పష్టమైన తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, ఆర్టికల్ 143(1) ఆధారంగా రాష్ట్రపతి ఇచ్చిన రిఫరెన్స్ కూడా న్యాయపర పరిమితుల్లో ఉండాలన్న విషయాన్ని గుర్తుచేశారు.

**“బీసీల హక్కులు నినాదాలతో కాదు, చట్టపరమైన చర్యలతో సాధ్యం”....** “బీసీ రిజర్వేషన్లు పబ్లిసిటీ స్టంట్లతో సాధ్యం కావు. ప్రభుత్వం నిజాయితీగా ఉంటే, అన్ని నివేదికలను బయట పెట్టాలి, చట్టబద్ధమైన కమిషన్‌ను ఏర్పాటు చేసి, దాని సిఫారసులపై వెంటనే చర్యలు తీసుకోవాలి” అని డా. వకుళాభరణం స్పష్టం చేశారు.

**“ఢిల్లీ ధర్నా – AICC దృష్టిలో పడేందుకు చేసిన షోకేస్”..** ఢిల్లీ ధర్నా వాస్తవానికి బీసీల కోసం కాదు, కేవలం %ూ×జజ% దృష్టిలో పడటానికి చేసిన పబ్లిక్ రిలేషన్స్ వ్యాయామమని ఆయన ఎద్దేవా చేశారు. “నిజమైన పోరాటం కోర్టుల వద్ద జరగాలి %–% ఢిల్లీలో స్టేజ్ చేసిన ధర్నాలతో కాదు,” అని డా. వకుళాభరణం తేల్చి చెప్పారు.

ఈ మీడియా సమావేశం లో బీసీ సంఘాలు నేతలు నేటమ్ నర్సింహ యాదవ్, మారుతి ప్రసాద్, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒబెన్ ఎలక్ట్రిక్ తర్వాతి తరం రోర్ ఈజెడ్ సిగ్మ్?1.27 లక్షల ప్రారంభ ధరతో విడుదల




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఒబెన్ ఎలెక్ట్రిక్, భారతదేశపు స్వదేశీ పరిశోధన మరియు అభివృద్ధి – ఆధారిత ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు, నేడు పరిమిత కాలం పాటు ?1.27 లక్షల నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక పరిచయ ధరకు బోల్డ్ ఎలక్ట్రిక్, తర్వాతి తరం ఎలక్ట్రిక్ ప్రయాణిక మోటార్ సైకిల్ అయిన రోర్ ఈజెడ్ సిగ్మ్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇరుకైన పట్టణ ప్రదేశాలలో సులభంగా ప్రయాణించడానికి గాను రివర్స్ మోడ్ కొత్తగా చేర్చబడిన అంశాలలో ఉంది, కాగా 5-అంగుళాల టిఎఫ్టీ కలర్ డిస్ప్లే అంతర్నిర్మిత నావిగేషన్, ట్రిప్ మీటర్ మరియు కాల్స్, సందేశాలు మరియు సంగీతం కోసం వాస్తవ-సమయపు హెచ్చరికలతో డాష్‌బోర్డ్ చర్యను మెరుగు పరుస్తున్నాయి. సౌష్టవంగా పునఃరూపకల్పన చేయబడిన సీటు సుదీర్ఘ ప్రయాణాలలో మెరుగైన సౌకర్యాన్ని అందిస్తుంది, కాగా బోల్డ్ డిజైన్ గ్రాఫిక్స్ మరియు కొత్త ఎలక్ట్రిక్ రెడ్ కలర్ ఇప్పటికే ఉన్న రంగుల ప్యాలెట్ – ఫోటాన్ వైట్, ఎలక్ట్రో అంబర్ మరియు సర్జ్ సియాన్ కు కొత్త శక్తిని జోడిస్తున్నాయి. ?1.37 లక్షల ప్రత్యేక పరిచయ ధరతో అందుబాటులోకి వచ్చింది. లాంచ్ ఆఫర్ వ్యవధి అనంతరం ధరలు వరుసగా ?1.47 లక్షలు మరియు ?1.55 లక్షలుగా ఉంటాయి. కస్టమర్లకు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ల ప్రపంచం లోనికి ప్రాప్యతావకాశాన్ని కలుగుజేస్తూ,రోర్ ఈజెడ్ సిగ్మ్ తక్కువంటే తక్కువ ?2,999 నుండి ప్రారంభమయ్యే ఈఎంఐ లతో లభిస్తోంది.ఒబెన్ యొక్క స్వదేశీ %ూ=శ% ఫ్రేమ్‌పై నిర్మించబడిన భారతీయ రోడ్ల కోసం ప్రత్యేకంగా అనువు చేయబడింది, ఇది 200 ఎంఎం అధిక గ్రౌండ్ క్లియరెన్స్‌ను, వైవిధ్యమైన నగర భూభాగాల్లో స్థిరమైన, సౌకర్యవంతమైన రైడ్ కోసం 7-స్టెప్ సర్దుబాటు చేసుకోదగిన రియర్ మోనో-షాక్ సస్పెన్షన్‌ను అందిస్తుంది. రైడర్ భద్రతపై బలమైన దృష్టిసారింపుతో రూపొందించబడిన ఇది, ప్రశస్తమైన ఆపుదల శక్తి కోసం యూనిఫైడ్ బ్రేక్ అసిస్ట్ వెహికల్ ని ఆన్ చేసినప్పుడు సిగ్నల్ ఇచ్చే డ్రైవర్ అలర్ట్ సిస్టమ్ (దాస్ ) ను కలిగి ఉంది. అత్యుత్తమ గ్రిప్ మరియు రోడ్డు స్థిరత్వం కోసం 130/70-17 వెడల్పు గల టైర్లు, నీరు-పారే రోడ్లపై నమ్మకమైన పనితీరు కోసం 230 ఎంఎం వాటర్-వేడింగ్ డెప్త్ మరియు జియో-ఫెన్సింగ్ ఆధారిత చోరీ రక్షణ, బ్యాటరీ చోరీ తాళం మరియు పేటెంట్ పొందిన విధ్వంసక రక్షణ వంటి తెలివైన భద్రతా ఫీచర్లతో భద్రత మరింత పెంపుదల చేయబడింది.

# దక్షిణాది నగరాల్లో హాలిడే రుణాలకు ఆదరణ

### - 38 శాతం డిమాండ్‌తో ముందంజ

### - 18 శాతంతో హైదరాబాద్ రెండో స్థానం, 14 శాతంత

హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణాది నగరాల్లో హాలిడే రుణాలకు ఆదరణ పెరిగిందని పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ తెలిపారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలు వ్యక్తిగత రుణాల ద్వారా తమ ప్రయాణ కోరికలను తీర్చుకుంటున్న వారిలో 38 శాతం డిమాండ్ ఉన్నట్లు పైసాబజార్ నివేదికలో వెల్లడైందన్నారు. పైసాబజార్ తాజా రిపోర్టు ‘హౌ ఇండియా ట్రావెల్స్ యూజింగ్ హాలిడే లోన్స్ (వాల్యూమ్ 2.0)’ ప్రకారం, 2025 మొదటి అర్ధ వర్షంలో వ్యక్తిగత రుణాలు తీసుకున్న వారిలో 27 శాతం మంది వాటిని సెలవు ప్రయాణాలకు వినియోగించారని పేర్కొన్నారు. ఇది 2023లో నమోదైన 21 శాతంతో పోలిస్తే గణనీయమైన వృద్ధి నమోదు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా చూసినపుడు ఢిల్లీ 35 శాతం డిమాండ్‌తో మొదటి స్థానంలో ఉందన్నారు. హైదరాబాద్ 18 శాతంతో రెండో స్థానాన్ని సాధించిందన్నారు. బెంగళూరు 14 శాతంతో నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. చెన్నై 6 శాతంతో ఉందన్నారు. వినియోగదారులు తమ ఆకాంక్షలు, జీవనశైలికి అవసరమైన ఖర్చుల కోసం క్రెడిట్‌ను నమ్మకంగా వినియోగిస్తున్న ధోరణి బలపడుతోందన్నారు. ఈ రెండో సంచిక నివేదిక ద్వారా ప్రజలు ఎలా తమ ట్రావెల్ డ్రీమ్స్‌ను తీర్చుకుంటున్నారో వివరించడం ఆనందంగా ఉందన్నారు. 2025లో హాలిడే రుణం తీసుకున్న వారిలో దాదాపు 30 శాతం మంది జెన్ జెడ్ తరం (వయస్సు 28 ఏళ్లు లేదా తక్కువ)కు చెందిన వారేనన్నారు. ఇది యువత తమ సెలవులను ప్లాన్ చేసుకునేందుకు ఫైనాన్షియల్ టూల్స్‌ను ఎలా వినియోగిస్తున్నారన్న దానికి నిదర్శనమని తెలిపారు.

# విఎన్ఆర్ విజెఐఈటిలో ఇకాసెక్స్ పేరిట అంతర్జాతీయ సదస్సు









నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతినగర్ లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ ఇంజినీరింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్స్ పురోగతి ఇతివృత్తంగా ఆరవ అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభోత్సవం జరిగింది. కళాశాలలోని సిఎస్ఇ విభాగంతో కలిసి విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, ఫ్రాన్స్లోని ఐఎమిటి బిజినెస్ స్కూల్, అసోం కజిరంగా విశ్వవిద్యాలయం, మోహన్ బాబు విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఇస్రో షార్ సంస్థలో విశిష్ట శాస్త్రవేత్త, సతీశ్ ధవన్ అంతరిక్షకేంద్ర పూర్వ సంచాలకులు డా.ఎస్. పాండియన్ ప్రత్యక్షంగా పాల్గొనగా ఇండో-ఫ్రెంచ్ పరిశోధనా భాగస్వామ్య సంస్థ సెఫిప్రా సంచాలకులు డా. నితిన్ సేఠ్ అతిథిగా అంతర్జాలవేదికగా పాల్గొన్నారు. బల్గేరియాలోని టికె ఇంజీరింగ్ సంస్థ ఉపాధ్యక్షురాలు ఆచార్య రోమియానా కున్చేవా, జెఎన్టిటియు హైదరాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఇ విభాగానికి నేతృత్వం వహిస్తున్న ఆచార్య డా.కె. పి. సుప్రీతి, సిఎంఆర్టిసి కళాశాల ఆర్ డీన్ ఆచార్య డా. కె. సృజన్ రాజు ప్రత్యేక ఆహ్వానితులుగా విజ్ఞానజ్యోతి సంస్థ అధ్యక్షులు దగ్గుబాటి సురేశ్ బాబు అంతర్జాలవేదిక ద్వారా పాల్గొనగా ఐఆర్బిటి సంస్థ ఆచార్యులు డా. రవి వడ్లమాని, విజ్ఞానజ్యోతి పూర్వాధ్యక్షులు డా. డి. ఎన్. రావు ప్రత్యక్షంగా ఈ సదస్సు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. 24 దేశాల నుంచి సుమారు 1450 పరిశోధనాపత్రాలు అందగా వాటిలో సుమారుగా 100 పత్రాలను సదస్సులో సమర్పణకు, స్ప్రింగర్ సంస్థ ద్వారా రెండు సంపుటాలుగా ప్రచురణకు స్వీకరించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డా. ఎస్. పాండియన్ మాట్లాడుతూ కంప్యూటర్ ఇంజినీరింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థల ద్వారా ఎన్నో పరిష్కారాలు రూపొందుతున్నాయని, భూమ్యాధారిత నెట్వర్క్ లు పెరుగుతున్నాయని చెబుతూ అంతరిక్ష పరిశోధనలలో రావలసిన పురోగతిని ప్రస్తావించారు. ఇటువంటి అధునాతన పరిశోధనల ద్వారా ఇతర రంగాల్లోనూ మార్పులు వస్తాయని, రోబోటిక్ శస్త్రచికిత్స వంటివి ముందుగా అంతరిక్ష అవసరాలకే రూపొందాయని వివరించారు. ఆయా రంగాల్లో పరిశోధనకు శక్తివంతమైన కంప్యూటింగ్, జిపియూ వ్యవస్థలు అవసరమని, సాంకేతికత ఉన్నా అవసరాలు తీర్చే స్థాయికి పెంచాలని ఆయన అభిప్రాయపడ్డారు. డా.నితిన్ సేఠ్ తమ సంస్థ సెఫిప్రా ద్వారా శాస్త్ర పరిశోధనలకు చేయూతనిస్తున్నామని వివరిస్తూ ఈ సదస్సులో ఫ్రాన్స్ కు చెందిన ఐఎమిటి విశ్వవిద్యాలయం కూడా భాగం కావటం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసారు. సామాజికాభివృద్ధికి తగిన బాటలు వేయడంలో ఇకాసెక్స్ 2025 వంటి సదస్సులు ముఖ్యపాత్రను పోషిస్తాయని, పరిశోధనల తాలూకు వాస్తవిక ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని త్రికరణశుద్ధితో, నీతిమంతమైన పద్ధతిలో పరిశోధనలను ప్రోత్సహించవలసిన అవసరముందని ఆయన నొక్కి చెప్పారు. డా. రవి వడ్లమాని మాట్లాడుతూ సాంకేతికాభివృద్ధి జరిగినా సాంకేతికత అందుబాటులోకి వస్తేనే ఉపయోగమని స్పష్టం చేసారు. స్ప్రింగర్ వంటి ఉన్నత నాణ్యతా ప్రమాణాలున్న అంతర్జాతీయ ప్రచురణసంస్థ ద్వారా వరుసగా ఆరేళ్ళు సదస్సులో సమర్పించిన పరిశోధనాపత్రాలు ప్రచురించటం విఎన్ఆర్ విజెఐఈటిలోని ప్రమాణాలకు మచ్చుతునక అని కితాబునిచ్చారు. ప్రత్యేక ఆహ్వానితుల్లో ఒకరయిన డా. సృజన్ రాజు మాట్లాడుతూ 2020లోని మొదటి సంచికలో 30 శాతంగా ఉన్న ప్రచురాణర్హత ఆరవ సంచికకి 7 శాతానికి వచ్చిందన్నది కూడా నాణ్యతాప్రమాణాలకు సూచిక అని, పరిశోధనాపత్రాలు కూడా కృత్రిమమేధ ద్వారా రూపొందించగల ఈ కాలంలో జాగ్రత్త సమీక్షించి ఎంపిక చేసిన సమీక్షకులను ఆయన కొనియాడారు. ఆచార్య డా. రోమియానా కునేచేవా, సురేశ్ దగ్గుబాటి, ఆచార్య డా. కె.పి. సుప్రీతిలతో సహా కళాశాల ప్రధానాధ్యాపకులు ఆచార్య డా. సి.డి. నాయుడు, సంచాలకులు ఆచార్య డా.బి. చెన్నకేశవరావు, సిఎస్ఇ విభాగానికి నేతృత్వం వహిస్తూ సదస్సుకి ముఖ్య అధ్యక్షులలో ఒకరయిన డా. వి. బేబీ కూడా ఈ ప్రారంభోత్సవంలో ప్రసంగించారు. వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు ప్రత్యక్షంగానూ, అంతర్జాలం ద్వారానూ ఈ సదస్సులో పాల్గొనగా ఈ మూడు రోజుల సదస్సులో ముగ్గురు నిపుణుల కీలకోపన్యాసాలు, కార్యశాలలు, పరిశోధనాపత్రసమర్పణ జరగనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# చేనేత కళాకారులకు శుభాకాంక్షలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కళాకారులకు చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ. పోగు పోగు కలిపి, అద్భుతమైన రంగుల్లో ఆలోచనత్మక నేతతో చేనేత కళాకారులు బట్టలు నేయడం అభినందనీయమనరు. చేనేత దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కళాకారుల నిమిత్తం ప్రత్యేక రాయితీలతో పాటు బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాలను కోరారు. చేనేత కళాకారులు జాతి ఔన్నత్యం కోసం తమ శ్రమను ఒడిచి పనిచేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్యాల వల్ల సిరిసిల్ల లాంటి ప్రాంతాల్లోనే చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు ఈ చేనేత దినోత్సవం నుండి దేశంలో ఏ చేనేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడకూడదని చేరాల నారాయణ విజ్ఞప్తి చేశారు.

# జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంత కర్త

## డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని చెస్ట్ ఆసుపత్రిలో వెంకగళరావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి కార్యక్రమములో చెస్ట్ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రొఫెసర్ శ్రవణ్ కుమార్‌తో కలిసి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కర్యాక్రమంలో చెస్ట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ సీమ తబుస్సం, డాక్టర్ ప్రభాకర్, వెంగళరావునగర్ కాలనీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ప్రసిడెంట్ బాలకృష్ణ, వెంగళరావు నగర్‌కాలనీ సోషల్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ ఎం.రంగారావు, టి.విరెడ్డి, గురునాథరావు, నాగరాజు, కుటుంబరావు, చెస్ట్ ఆసుపత్రి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ వాస్క్యులర్ డే సందర్భంగా వాక్‌థాన్, అవగాహన కార్యక్రమం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: నేషనల్ వాస్క్యులర్ డే సందర్భంగా, కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్స్, వాస్క్యులర్ టీం తరఫున, వాస్క్యులర్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో ప్రత్యేక వాక్‌థాన్‌ను నిర్వహించనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. వాక్ ఎ మైల్ టు లివ్ విత్ ఎ స్మైల్" అనే పేరుతో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఆగస్టు 6వ తేదీ ఉదయం 6:30 గంటలకు సంజీవయ్య పార్క్, నెక్లెస్ రోడ్, హైదరాబాద్ లో జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ప్రధానంగా "అవయవాన్ని కాపాడండి, జీవితాన్ని నిలబెట్టం డి%-% జీవితం కాపాడండి అంప్యూటేషన్‌లకు చెబుదాం వద్దని" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడం లక్ష్యంగా, వాస్క్యులర్ వ్యాధులు సరైన సమయంలో చికిత్స అందకపోతే, అంప్యూటేషన్ (చేతులు లేదా కాళ్లను తొలగించాల్సిన పరిస్థితి) వరకు దారి తీసే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తూ కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్స్ ప్రజారోగ్యం పట్ల ఉన్న నిబద్ధతను చాటి చెబుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నిషాన్ రెడ్డి బి., కన్సల్టెంట్ వాస్క్యులర్ %డ% ఎండోవాస్క్యులర్ సర్జన్ %-% ఆర్టరీ, వేన్ %డ% డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ భారతదేశంలో వాస్క్యులర్ వ్యాధుల భయంకర పరిస్థితిపై వివరించారు. "ప్రతి సంవత్సరం భారతదేశంలో సుమారు 25,000 మంది వాస్క్యులర్ సమస్యల వల్ల చేతులు లేదా కాళ్లను కోల్పోతున్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్న రోగులలో ఇది అధికంగా కనిపిస్తుంది. అయితే, వీటిని త్వరితంగా గుర్తించి, సరైన వైద్యచర్యలు తీసుకుంటే, 80% వరకు అంప్యూటేషన్‌లను నివారించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా మేము ప్రజలకు ఈ నివారించదగిన సమస్యలపై అవగాహన కల్పించేందుకే ఈ అవగాహన వాక్ ను నిర్వహించినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున కళాశాల విద్యార్థిని విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది డాక్టర్లు పాల్గొన్న అవగాహన వాకతాన్ ను ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల జండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన శరీరంలో ముఖ్యమైన కాళ్లు చేతుల్లో తలెత్తే వాస్క్యులర్ సమస్య కారణంగా ఒక్కోసారి కాలును కూడా పూర్తిగా తీసేయాల్సి వచ్చే పరిస్థితులకు కూడా దారితీస్తుందని ఇటీవల మా బంధువులకు ఒకరికి ఎదురైన ఈ సమస్య కారణంగా తెలుసుకున్నానని తెలిపారు. ఇలాంటి సమస్యల తలెత్తకుండా ప్రతి ఒక్కరూ ఫిజికల్ గా ఫిట్ గా ఉండేందుకు తగిన వ్యాయామం, వాక్ చేయాలని తెలిపారు. సీనియర్ మెడికల్ జర్నలిస్ట్ %డ% యాంకర్ మాధవి సిద్దం మాట్లాడుతూ వేస్కులర్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఈ సమస్యపై అవగాహన కల్పించేందుకు కిమ్స్ సన్ షైన్ బేగంపేట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నవ్వుతూ జీవించడానికి ఒక మైలు నడవండి అనే నినాదంతో అవగాహన వాకతాను నిర్వహించడం మంచి కార్యక్రమంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్స్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకర్ జాధవ్ వాక్ లో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. అవగాహన వాక్కులో డాక్టర్ సి హెచ్ గోపాల్, డాక్టర్ నివేదిత, డాక్టర్ నవ వికాస్, హాస్పిటల్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ సార్ జయంతి

## అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ అని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని పర్వత్‌నగర్ ఆటోస్టాండ్ వద్ద జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ భావజాలాల వ్యాప్తికోసం తుదిశ్వాస వరకు స్వరాష్ట్రం కోసం పరితపించిన ఆదర్శమూర్తి, స్వరాష్ట్ర సాధనకు సుగమం చేసిన మహనీయులని జయశంకర్‌ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాహెద్ షరీఫ్ బాబా, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్, తెరాస రాజు, చాంద్‌షబ్, అబ్దుల్ హమీద్, సాంబయ్య, కందాడడి రామ్‌రెడ్డి, కళ్యాణ్ నాయక్, మల్లిఖార్జున్, రవీందర్‌రెడ్డి, మొయిన్, కమల్‌వాసన్, బాలయ్య, సంజీవ, మాధవచారి, విజయ్‌గౌడ్, రాజు చారి, రామూయాదవ్, యోగి, బద్రునాయక్, రాజు, పార్వతమ్మ, రేవతి, చిట్టెమ్మ, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ ముమ్మరంగా కొనసాగుతోంది




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే రోడ్డుపై గుంతలు (పాట్ హోల్స్), క్యాచ్ పిట్స్ మరమ్మత్తులు, సెంట్రల్ మీడియన్ చిన్న పనులపై జీహెచ్ఎంసీ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది.

2025 ఆగస్టు 6న జరిగిన డ్రైవ్‌లో మొత్తం 225 బీటీ/సీసీ రోడ్డుపై గుంతలు పూడ్చడం జరిగింది. అలాగే 7 క్యాచ్ పిట్స్‌ను మరమ్మతు చేయడం, 10 క్యాచ్‌పిట్ కవర్లను మార్చడం, 3 సెంట్రల్ మీడియన్ చిన్న పనులు కూడా పూర్తి చేయడం జరిగింది.

ఇప్పటి వరకు 11,399 కు గాను,8158 మరమ్మత్తులు పూర్తి చేసారు.

జోన్ల వారీగా వివరాలు:

చార్మినార్ జోన్: నేడు 32 పాట్ హోల్స్ పూడ్చడం, 5 క్యాచ్ పిట్స్ మరమ్మతు

ఎల్బీ నగర్ జోన్: 21 పాట్ హోల్స్

ఖైరతాబాద్ జోన్: 15 పాట్ హోల్స్

శేరిలింగంపల్లి జోన్: 42 పాట్ హోల్స్

కూకట్‌పల్లి జోన్: 37 పాట్ హోల్స్, 2 క్యాచ్ పిట్స్, 3 కవర్ రీప్లేస్‌మెంట్

సికింద్రాబాద్ జోన్: 78 పాట్ హోల్స్, 1 క్యాచ్‌పిట్ కవర్ మార్చడం

ఈ డ్రైవ్ లో భాగంగా ప్రజల ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. రోడ్లను సురక్షితంగా మార్చడమే లక్ష్యంగా ఈ చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# కార్వాన్‌లోని మార్కండేయ భవన్‌లో సామూహిక శ్రావణి ఉపాకర్మ గాయిత్రి ధారణ రక్షా బంధన్ కరపత్రం ఆవిష్కరణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంద్రోనీ కార్వాన్‌లోగల శ్రీమార్కండేయ భవన్‌లో ఈనెల 9వ తేదిన భవనంలో కార్వాన్ పద్మశాలి సంఘం, పద్మశాలి యువజనం సంఘం, పద్మశాలి మహిళా సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో సామూహిక శ్రావణి ఉపాకర్మ గాయిత్రి ధారణ, రక్షా బంధన్ కార్యక్రమం,ఆగస్టు,15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు,పద్మశాలి ప్రతిభావంతులైన విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రతిభ పురస్కార అవార్డులను అందజేస్తున్నట్లు కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణ ,మాజీ అధ్యక్షులు గుండు గోపాల్,ప్రతినిధులు వాసం కుమార్,మదన్‌మోహన్, గంజి రఘునాథ్,జె. జితేందర్, నామని రాజులు తెలిపారు. బుధవారం మార్కండేయ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమ బ్రోచర్‌ను లాంఛనంగా వారు ప్రత్యేకంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9వ తేదిన ఉదయం 8.00 గంటలకు శ్రీ శివ మార్కండేయ స్వామివారి దేవాలయంలో యజ్ఞం,గాయిత్రి ధారణ-రక్షా బంధనం,అనంతరం శ్రీ సత్యనారాయణస్వామి



వ్రతం,మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలను బ్రహ్మశ్రీ అవధూత శర్మగారి ఆధ్వర్యంలో పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పద్మశాలి కులబంధువులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు.

# 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధితో పనిచేస్తోంది : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణ ప్రభుత్వం బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధితో పనిచేస్తోందని,దీనికోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి పార్లమెంట్‌కు పంపిందని పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా కులగణన చేసి ఆ మేరకు రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా లేదని,ముస్లింల ముసుగులో వివిధ బీసీ కులాలకు అన్యాయం చేయాలని చూస్తోందని ఆమె ఆరోపించారు.గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి చూపకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు.బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజల హృదయాల్లో జయశంకర్ ఎప్పటికీ నిలిచే ఉంటారు : దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ ప్రజల గుండెల్లో జయశంకర్ ఎప్పుడూ నిలిచే ఉంటారన్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం ఎల్.బి.నగర్ ప్రధాన రహదారిపై ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమం కోసం, ఉద్యమ భావజాల ప్రసరణ కోసం తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి, శ్రీనివాస చారి,సల్వాచారి, ప్రతిక్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని మియాపూర్ రోడ్డులో నారెన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిజాంపేట్ ప్రగతి నగర్ నివాసులు కాశబోయిన శివశంకర్ కుమార్తె వివాహ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జితయ్య, నాయకులు ఉట్ల శ్రీహరి, నిరుడి గణేష్, సంజీవ్, రవి, క్రిష్ణ, నరేష్, నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి గద్దర్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : మళ్లీ దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి గద్దర్ అని ప్రముఖ సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. యుద్ధనౌక గద్దర్ ద్వితీయ వర్ధంతి సభ గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణమూర్తి పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా చైతన్యం ఉద్యమ నావ వాగ్గేయకారుడు గద్దర్ అని కీర్తించారు. గద్దర్ జీవితాంతం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన మాట, పాటతోనే కాకుండా ప్రజా ఉద్యమంలో పాల్గొన్న యుద్ధ నౌక అన్నారు. మార్క్స్ సిద్ధాంతం అంబేద్కర్ రాజ్యాంగంను మిళితం చేసి సమాజ మార్పు కోసం జీవితాన్ని అంకితం చేసిన తెలంగాణ తొలి ఉద్యమకారుడని గుర్తు చేశారు. గద్దర్ పేరిట సినిమా అవార్డు లు ప్రభుత్వం ఇవ్వడం సముచితం అని ఆయన సినిమాలో ఉద్యమ పాటలు తో పాటు ఉదాత్త గీతాలు రాశారని పేర్కొన్నారు . అవార్డులో గద్దర్ చిత్రం ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా గాయకుడు జయ రాజ్ మాట్లాడుతూ.. గద్దర్ వ్యక్తి కాదు ఉద్యమ శక్తి అని కొనియాడారు. గద్దర్ ఫౌండేషన్ స్థాపకుడు క్రాంతి కిరణ్ సారథ్యంలో జరిగిన సభా కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వెన్నెల, విమల గద్దర్ , సుల్తాన్ యాదగిరి, కవి నర్సి రెడ్డి, సిపిఎం నాయకులు జూలకంటి రంగారెడ్డి, నరసింహా రావు పాల్గొని ప్రసంగించారు.

# ఇంకుడు గుంతల నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్ కె నగర్, విష్ణుపురి కాలనీలలో బుధవారం కార్పొరేటర్ శ్రవణ్, జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటిం చారు. ఆ కాలనీలలో నూతనంగా చేపడు తున్న ఇంకుడు గుంతల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగ శ్రవణ్ మాట్లా డుతూ, నీళ్లు లోపలకు వెళ్లే విధంగా ఇంకు డు గుంత చుట్టూ పల్లాన్ని ఏర్పాటు చేయా లని సూచించారు. ఇంకుడు గుంతల పైన నాణ్యమైన గ్రిల్స్ వేసి వాహన చోదకులకు ఇబ్బంది కాకుండా చూడాలన్నారు. పనులు జరిగే సమయంలో భద్రతా ప్రమాణలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, ప్రసాద్, విమల, నందు యాద వ్, జైకృష్ణ, జైశ్రీరామ్ వేణు, రవి, మురళీ గౌడ్, విశ్వనాథ్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్వే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన హైదరాబాద్ జిల్లా సర్వే అధికారి శ్రీరామ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లాలోని వివిధ మండల కార్యాలయాల పరిధిలోనున్న ప్రభుత్వ భూములను ఏప్పటికప్పుడు సర్వే చేపట్టి,అట్టి స్థలాలు ఆక్రమణలకు గురికాకుండ చూడాలని హైదరాబాద్ జిల్లా సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్స్ అధికారి శ్రీరామ్ అన్నారు. బుధవారం జిల్లాలోని అన్ని మండలాల సర్వేయర్లతో ప్రత్యేకంగా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని సర్వేయర్లను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలో,అన్ని మండలాలకు సంబంధించిన మండలాల సర్వేయర్లతో సమావేశం ఏర్పాటుచేసి, సర్వే విధానం,పెండింగ్ పనులపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. సర్వే కార్యాలయానికి అందినటువంటి ప్రజావాణి దరఖాస్తులను వెంటనే విచారణ జరిపి,తగిన నివేదికను సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములను ఏప్పటికప్పుడు పరిశీలించి, ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని,వెంటనే తగిన రిపోర్టునుకూడ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డీసీ జకియా సుల్తానాను కలిసిన బీజేపీ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కొత్తగా వచ్చిన మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానాను బుధవారం బీజేపీ మోర్చ మల్కా జిగిరి అసెంబ్లీ కన్వీనర్ పి.కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆమెకు, శాలువా కప్పి ఘనంగా సన్మానించి స్వాగతాభినందనలు తెలియజే శారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి డివి జన్ కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ సీనియర్ నాయకులు బక్క నాగరాజు, ఉడుత నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎయిర్ మిషన్ తో డ్రైనేజీ కాలువ శుభ్రం



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో గత కొంత కాలంగా యుజీడి ఓవర్ ఫ్లో సమస్య నెలకొంది. ఈ సమస్యను బీఆర్ఎస్ మౌలా లి డివిజన్ సీనియర్ నాయకులు ఉస్మాన్, వంశీ ముదిరాజ్ లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లా రు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, హెచ్ ఎం డబ్ల్యూఎస్ఎస్, జీహె చ్ఎంసీ అధికారులతో మాట్లాడారు. ఆయన ఆదేశాలు మేరకు బుధవారం సిబ్బంది ఆర్టీసీ కాలనీకి వచ్చారు. ఎయిర్ మిషన్ సహాయం తో డ్రైనేజీ కాలువలో చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. సమస్య పరిష్కరానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యేకు, నాయకులకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 6) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం త్వరగా ఆమోదించేలా అన్ని రాజకీయ పార్టీలు చొరవ చూపాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, వెంకటేష్, దశరథం, రాములు, రమేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదంలో జాప్యం చేస్తుందని వారు విచారం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదిస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు , బిల్లును అడ్డుకునేవారు బీసీల ద్రోహులుగా మిగిలిపోతారని తెలిపారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసిపి

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 6) : ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ను షాద్ నగర్ లక్ష్మి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు రికార్డులు, కేస్ లకు సంబందిచిన వివరాలను సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి తగు సూచనలు సలహాలు అందజేశారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ సిబ్బంది వర్తికల్ డ్యూటి ల గురించి అరా తీసి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దంగా ఉండాలని వారికి సూచించినట్లు చెప్పారు. గ్రామాలలో సమాచార వ్యవస్థను పటిష్టం పరుచుకోవాలి ఆదేశించినట్లు వివరించారు.

## లక్ష రూపాయలు అందించి గొప్ప సహ హృదయాన్ని చాటారు

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06):మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి లక్ష రూపాయలు గొప్ప సహృదయాన్ని చాటారనీ మాతృదేవోభవ నిర్వాహకులు గట్టు గిరి అన్నారు. మాతృదేవోభవ అనాధాశ్రమం ఆద్వర్యంలో మానసిక వికలాంగులకు నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆశ్రమాన్ని సందర్శించి అనాధ ఆశ్రమానికి బోర్ ఏర్పాటు చెయ్యటం కోసం తమవంతు సహాయంగా వికారాబాద్ కు చెందినా చింతల శేఖర్ గుప్తా,మద్ది ప్రభాకర్ రెడ్డి,శెట్టి రాజు,శివ ప్రసాద్, సత్యనారాయణ, వెంకటేష్, వీరేశం,రాపక నరేష్,శ్రీను,గూడెం ప్రశాంత్,పాండు లందరూ కలిసి లక్ష రూపాయలను అందించి గొప్ప సహ్రుదయాన్ని చాటారు.ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు.గిరి మాట్లాడుతూ... అడిగిన వెంటనే స్పందించి బోర్ ఏర్పాటుకు సహకరించిన దాతలందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మానసిక వికలాం గులకు నిర్మించనున్న నూతన ఆశ్రమ నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమవంతుగా తోచిన సహాయం అందించాలని ఆయన కోరారు.

## ఘనంగా టిఎన్‌జివోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో కేంద్ర సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌లు పాల్గొని ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి,మారం జగదీశ్వర్‌కు తినిపించారు. అదేవిధంగా రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో,నాంపల్లి బంగారు మైసమ్మ ఆలయంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ నేతలు కస్తూరి వెంకట్ ,కె.ఆర్.రాజ్‌కుమార్,వైదిక్,జి.గీత, ముఖీం ఖురేషి,తూముకుంట రాజు,జాఫరీ, రాజ్‌కుమార్, శివకుమార్, శేఖర్, అనిల్‌కుమార్,హరీష్ తదితరులు పాల్గొని, ప్రత్యేకంగా మారం జగదీశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు.

## చందానగర్ శాఖ ఏబీవీపీ నూతన కమిటీ నియామకం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చందానగర్ శాఖ కమిటీ ని బుధవారం నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రిషి హాజరై నూతన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా చందానగర్ శాఖ అధ్యక్షుడిగా భూమయ్య ,కార్యదర్శిగా తరుణ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తామని,యువతలో దేశభక్తి పెంపొందించేందుకు కృషి చేస్తామని, విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతామని అన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు,నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

## మహనీయుల విగ్రహాలను సఫిల్ గూడ టాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసి, ప్రాణ త్యాగాలు చేసిన ఉద్యమకారులు, మహనీయుల విగ్రహాలను సఫిల్ గూడ మినీ టాంక్ బండ్ పై ఏర్పాటు చేయా లని మల్కాజిగిరి బీసీ సంఘం నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్, పొనగంటి హరి కృష్ణ యాదవ్ లు కోరారు. బుధవారం వారు, జీహెచ్ఎంసీ మల్కాజిగిరి మునిసిపల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూల పల్లి సుందర్ యాదవ్ మాట్లాడుతూ, తెలం గాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో వీరోచిత పోరాటం చేసి తమ ప్రాణాలను త్యాగం చేశా రని తెలిపారు. ఎందరో ఆ మహనీయుల గురించి బావి తరాల వారికి తెలియజేయా ల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఆ వీరుల విగ్రహాలను సఫిల్ గూడ మినీ టాంక్ బండ్ పై ఏర్పాటు చేసి వారి జయం తి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు.

# తెలంగాణ సాధనే ఆశయంగా తన జీవిత లక్ష్యం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06):తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ 91వ జయంతి సందర్భంగా జయశంకర్ అవార్డు ను విశ్వబ్రాహ్మణ సంఘం రంగారెడ్డి జిల్లా మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డు పసునూరి బిక్షపతి చారికి అందజేశారు. బుధవారం నాడు జిల్లా మహనీయుల జయంతి ఉత్సవాల కన్వీనర్ ఆందోజు దయానంద ఆచారి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సహస్ర కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి వారి పేరు మీద ఆరుగురు ప్రజాసేవ చేసిన నాయకులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పసునూరి బిక్షపతి చారి ఆచార్య జయశంకర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే నీళ్లు నిధులు ఉద్యోగాలు దక్కుతాయని తెలంగాణ ప్రజల బతుకులు మారుతాయని తెలంగాణ సాధనే ఆశయంగా తన జీవిత లక్ష్యం అని పోరాడిన సిద్ధాంతకర్త జయశంకర్ సార్ అని కొనియాడారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతిపితగా ప్రకటించాలని వారి జయంతి వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, ప్రధాన కార్యదర్శి చెల్లేటి కృష్ణమూర్తి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పులిగిల్ల శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి పెద్దకొలిమి బ్రహ్మచారి, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు రాపల్లి కృష్ణమాచారి, నరేంద్ర చారి, శ్రీనివాసచారి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్
- కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానంలోని అవకాశాలు ఉపయోగించుకోవాలి : పారిశ్రామిక బాధ్యులు మాధురి
- బ్రాహ్మణ పరిషత్ సమాజ హితం కోసం వారధిగా ప్రభుత్వానికి ప్రజలకు పనిచేస్తుంది : ● డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి




నిజాంపేట్, మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక వేత్త లు రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ ప్రగతి నగర్ లోని పట్టాభి రామాంజనేయ దేవాలయ ప్రాంగణంలో బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన నూతన వ్యాపారం రుణ సదుపాయం అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకులో సమాజంలోని చిరు వ్యాపారం నుండి పెద్ద పెద్ద వ్యాపారస్తుల వరకు రుణముల అందించి వారి వ్యాపార అభివృద్ధికి పాటుపడుతున్నాయని ఆయా రుణాలను బట్టి వ్యక్తిగత పూచీకత్తుతో రుణాలు ఇచ్చే సదుపాయంతో పాటు సబ్సిడీలతో కూడిన రుణములను కూడా ప్రభుత్వాలు అందిస్తున్నాయని తెలియజేశారు. ప్రధానంగా ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలను నాలుగు వర్గాలుగా ఉన్నాయని వాటిని ఆయా వెబ్సైట్లలో పరిశీలించి అర్హతలను బట్టి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని శివప్రసాద్ అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోరే బ్రాహ్మణ ఐక్యవేదిక అన్ని వర్ణాల వారికి ఉపయుక్తంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతోపాటు వారికి ఆర్థికంగా సహకారాన్ని అందించే బ్యాంకుల ద్వారా రుణాలు పొందడానికి కావలసిన అవగాహన చేయడంతో పాటు అర్హులకురుణాలు ఇప్పించే విధంగా ఐక్యవేదిక కృషి చేస్తుందని మూర్తి తెలిపారు. జిల్లా పారిశ్రామిక బాధ్యులు మాధురి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణ సదుపాయ పథకాలను సబ్సిడీ రుణాలను సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా పలువురు పారిశ్రామికవేత్తలు నూతనంగా వ్యాపారం ప్రారంభించాలనుకునేవారు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ లీడ్ బ్యాంకు మేనేజర్ భుజంగరావు ఎం వి సోమేశ్వర్లు పి. శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శిరీష, ఆనంద్, కృష్ణ, బి శైలజ, ఎం జానకి, సునీత, ఎన్ సురేంద్రనాథ్, పివీఎస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## 847కిలోల గంజాయిని పట్టుకున్న ఈగల్ జాయింట్ ఆపరేషన్ టీమ్–ఇద్దరు నిందితులు అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈగల్ జాయింట్ ఆపరేషన్ టీమ్,ఆర్.ఎ న్.సి.సి.ఖమ్మం టీమ్,సైబారాబాద్ నార్కొటిక్ పోలీస్ స్టేషన్,ఎలైట్ యాక్షన్ గ్రూప్ డ్రగ్ లో ఏన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) సంయుక్తంగాకల్సి దాడులు నిర్వహించి,ఇద్దరు అంతర్‌రాష్ట్ర గంజాయి నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి 847 కిలోల (411 ప్యాకెట్ల) హైగ్రేడ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఈగల్ ఎస్.పి. సిహెచ్. రూపేష్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... ఒడిశా రాష్ట్రంకు చెందిన ఖిల్లా ధనా (29),రాజేందర్ బాజింగ్ (26)లు ఇద్దరు ఒడిశా రాష్ట్రంలోని మల్కాజిగిరికు చెందిన వారని,వీరిమీద గతంలోకూడ నేరానికి పాల్పడిన కేసులు నమోదు ఉన్నట్లు వారు తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు మంగళవారం శంషాబాద్‌లోని జామా మసీద్‌వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, ఇద్దరు నిందితులు 847 కిలోల గంజాయిని ఎంతో పకడ్బందిగా తరలిస్తుండగా, అట్టి వాహనాన్ని తమ పోలీసులు ఆపి తనిఖీ చేయగా, వాటిలో పెద్ద మొత్తంలో గంజాయితోపాటు మహేంద్ర బోలేరో వాహనం,రెండు మొబైల్ ఫోన్లు,ఓ తల్వార్‌లను స్వాధీనం చేసుకుని,రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

## హైదరాబాద్ నార్కొటిక్ ఏన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో 21కిలోల డ్రగ్ స్వాధీనం–ఒకరి అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ డ్రగ్ సరఫరాదారుడిని హైదరాబాద్ నార్కొటిక్ ఏన్‌ఫోర్స్‌మెంట్ విభాగంవారు ప్రత్యేకంగా అంబర్‌పేట్ పోలీసులతోకల్సి ఎంతో చాకచక్యంగా డ్రగ్స్ సరఫరాదారుడిని పట్టుకుని,అతనివద్దనుంచి 21 కిలోల పప్పీహుస్క్‌ను,రెండు మిక్సర్ గ్రౌండర్‌ను,రెండు జార్‌లను,వేయింగ్ మిషన్లు,మొబైల్ ఫోన్,హిరో స్పెండర్ వాహనాలు అన్ని కల్పి సుమారు రూ.3,50,000ల విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... రాజస్తాన్ బర్మేర్ జిల్లాకు చెందిన స్టీల్ వెల్డింగ్ వర్క్ చేసే మంగళ రామ్ (44), ఇతను రాజస్తాన్ రాష్ట్రంనుంచి బ్రతుకు తెరువుకోసం ఉప్పల్ చెంగిచెర్లలో నివసిస్తున్నాడు. ఇతను పప్పీ హుస్క్‌ద్వారా అధికంగా లాభాలను గడించవచ్చంటూ,అందుకు తగిన పథకాన్ని రచించి,రాజస్థానలో దొరికే పప్పీ హుస్క్‌ను తక్కువ ధరకు కొనుగోలుచేసి, నగరంలో అధిక ధరకు అమ్మేవాడని ఆయన చెప్పారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు అంబర్‌పేట్ పోలీసులతోకల్సి నిందితుడిని ఎంతో చాకచక్యంగా పట్టుకుని,అతనివద్దనుంచి 21 కిలోల పప్పీ హుస్క్‌ను ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ జి.ఎస్.డేనియల్,ఎస్.ఐ. సి. వెంకటరాములు, అంబర్‌పేట్ డి.ఐ. మహ్మద్ హాఫీజుద్దీన్,ఎస్.ఐ.తరుణ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పెట్లబుర్జ్‌లోని నగర పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పాత వస్తువులు వేలం– డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పురానాపూల్ పేట్లబుర్జ్‌లోని హైదరాబాద్ సిటీ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కార్యాలయం ప్రాంగణంలో గురువారం ఉదయం 11.00 గంటలకు పాత వస్తువులను వేలం వేస్తున్నట్లు డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో వివిధ రకాల పాత ఐరన్,ఏ.సి.లు,టెంట్,చైర్స్,ఫర్మీచర్స్,హెల్మేట్స్,ఏయిర్ కూలర్లు,ప్లాస్టిక్‌చైర్స్‌లను వేలం వేస్తున్నట్లు, ఈ వేలంలో పాల్గొనే ఆసక్తిగలవారు వివరాలకు స్టోర్ ఇన్‌స్పెక్టర్ కె. రవి,మొబైల్ 8712661326అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

## 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 6) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం త్వరగా ఆమోదించేలా అన్ని రాజకీయ పార్టీలు చొరవ చూపాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, వెంకటేష్, దశరథం, రాములు, రమేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదంలో జాప్యం చేస్తుందని వారు విచారం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదిస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు , బిల్లును అడ్డుకునేవారు బీసీల ద్రోహులుగా మిగిలిపోతారని తెలిపారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసిపి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 6) : ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ను షాద్ నగర్ లక్ష్మి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు రికార్డులు, కేస్ లకు సంబందిచిన వివరాలను సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి తగు సూచనలు సలహాలు అందజేశారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ సిబ్బంది వర్తికల్ డ్యూటి ల గురించి అరా తీసి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దంగా ఉండాలని వారికి సూచించినట్లు చెప్పారు. గ్రామాలలో సమాచార వ్యవస్థను పటిష్టం పరుచుకోవాలి ఆదేశించినట్లు వివరించారు.

## లక్ష రూపాయలు అందించి గొప్ప సహ హృదయాన్ని చాటారు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 06):మాతృదేవోభవ అనాధ ఆశ్రమానికి లక్ష రూపాయలు గొప్ప సహృదయాన్ని చాటారనీ మాతృదేవోభవ నిర్వాహకులు గట్టు గిరి అన్నారు. మాతృదేవోభవ అనాధాశ్రమం ఆద్వర్యంలో మానసిక వికలాంగులకు నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆశ్రమాన్ని సందర్శించి అనాధ ఆశ్రమానికి బోర్ ఏర్పాటు చెయ్యటం కోసం తమవంతు సహాయంగా వికారాబాద్ కు చెందినా చింతల శేఖర్ గుప్తా,మద్ది ప్రభాకర్ రెడ్డి,శెట్టి రాజు,శివ ప్రసాద్,సత్యనారాయణ,వెంకటేష్,వీరేశం,రాపక నరేష్,శ్రీను,గూడెం ప్రశాంత్,పాండు లందరూ కలిసి లక్ష రూపాయలను అందించి గొప్ప సహ్రుదయాన్ని చాటారు.ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు.గిరి మాట్లాడుతూ... అడిగిన వెంటనే స్పందించి బోర్ ఏర్పాటుకు సహకరించిన దాతలందరికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మానసిక వికలాంగులకు నిర్మించనున్న నూతన ఆశ్రమ నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమవంతుగా తోచిన సహాయం అందించాలని ఆయన కోరారు.

